ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
20
శుక్రవారం 5 జనవరి 2018
గురువారం ఉష్ణోగ్రతలు – కనిష్ఠం : 14.0 గరిష్ఠం : 29.0



ఘనపురం ఆయకట్టుకు

సింగూరు జలాలు

- ఎత్తిన గేట్లు సాయంత్రానికి మూసివేత
- 0.35టీఎంసీలు విడుదల

5



హెచ్‌ఎంలూ

నిర్లక్ష్యం

వీడండి

- విద్యార్థుల సమాచారాన్ని 'వెబ్‌సైట్'లో నమోదు చేయండి
- సమన్వయంతో మంచి ఫలితాలు సాధించాలి
- కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాఠశాలలను సందర్శించాలి
- డీఈవో విజయకుమారి 5 లో



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో విజయకుమారి



హత్నూర్‌లో ఆటో స్టార్టర్ ద్వారా పంటలకు సరఫరా అవుతున్న బోరు నీరు

ఆటో స్టార్టర్లతో

అనర్థాలే!

5

- దుబారా అవుతున్న కరెంట్ వాడకం
- వృథా అవుతున్న నీరు
- తగ్గుముఖం పడుతున్న భూగర్భ జలాలు
- తొలగింపుపై అందని ప్రభుత్వ ఉత్తర్వులు

సర్కారు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో ఇప్పుడు ఆటోస్టార్టర్లపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. దీనివల్ల విద్యుత్ వృథా అవుతుండడమే కాకుండా భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పడుతున్నాయి. ఇన్ని విధాలా అనర్థాలు కలిగిస్తున్న ఆటో స్టార్టర్లను తొలగించాలని సీఎం కేసీఆర్ నోటిమాటగా చెప్పినా ప్రభుత్వపరంగా ఉత్తర్వులు ఇంకా వెలువడలేదు. అధికారులూ ఏ చర్యలూ తీసుకోలేకపోతున్నారు.

ఆటోస్టార్టర్లు.. ఎక్కడెన్ని?
జోగిపేట విద్యుత్ డివిజన్‌లో 24,511
జహీరాబాద్ 23,650
సంగారెడ్డి పరిధిలో 1,44,502
పటాన్‌చెరు పరిధిలో 5,277
మొత్తం 67,941
జిల్లాలో 84,927 వ్యవసాయ కనెక్షన్లు



జిల్లా గ్రంథాలయ సంస్థలోని లూయీస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

అంధులపై సానుభూతి కాదు.. సాయం చేయండి

- దివ్యాంగులకుప్రత్యేక శాఖ ఏర్పాటుకు యత్నం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- దివ్యాంగులు భగవత్ స్వరూపులు : జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి 4

నత్తనడకన నాలా పనులు!

- బొబ్బిలికుంట మరమ్మతులకు అడుగడుగునా అడ్డంకులు
- మరమ్మతు పనులకు రూ.5.30 కోట్లు విడుదల చేసినా ఫలితం శూన్యం
- నాలాలపై అడ్డగోలుగా ఇళ్ల నిర్మాణాలు
- వాక్‌వే నిర్మాణంలో నిలిచిపోయిన పనులు

పిచ్చిమొక్కలతో నిండిపోయిన బొబ్బిలికుంట



4

ఇంటర్వ్యూ

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

» గజ్వేల్ సీఐ ప్రసాద్



గజ్వేల్, జనవరి 4: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు గజ్వేల్ సీఐ గురువారం 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

శాంతి భద్రతల పరిరక్షణకు పల్లె నిద్రలు, కనువిప్పు లాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం.

ప్రజలతో మమేకానికి ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

గ్రామ సందర్శన, పల్లె నిద్ర, గ్రామ పోలీస్ అధికారి నియామకం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాం.

ఫ్రెండ్లీ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ లక్ష్యమేమిటీ?

పోలీసుల వద్దకు వచ్చే ఫిర్యాదుదారు, బాధితులతో ఫ్రెండ్లీగా మాట్లాడుతూ వారి వద్ద నుంచి సమాచారం సేకరిస్తున్నాం. దీంతో అసాంఘిక కార్యకలాపాలతో పాటు చోరీలను అడ్డుకునేందుకు వీలు పడుతుంది.

భక్తి

ఆశీర్వచనంలో అక్షింతల ప్రాధాన్యం



గజ్వేల్, జనవరి 4: అక్షింతల(బియ్యం)ను చల్లడం వలన కలిగే ప్రయోజనాల గురించి, పండితులు చెబుతున్న విషయాన్ని పరిశీలిస్తే... బియ్యం చంద్రుడుకి కారకం. చంద్రుడు అంటే మనస్సుకు కారకుడు. అంటే మనస్ఫూర్తిగా ఇచ్చే ఆశీర్వచనానికి చిహ్నం. బియ్యంలో కలిపే పసుపు గురువుకు కారకం. గురువు శుభగ్రహం. ఆయనకు సంకేతంగా, శుభానికి సంకేతంగా పసుపు రంగు కలిపిన అక్షింతలను మంత్రపూర్వకంగా తలమీద జల్లుతారు. అక్షింతలను ఎవరి తలపై చల్లి ఆశీర్వదిస్తే వారికి ఏ రకమైన విఘ్నాలు లేకుండా జీవితంలో అభివృద్ధి చెందుతారని చెబుతున్నారు.

ఉద్యోగ పర్వం

అనియత విద్యా సూపర్‌వైజర్లను సీఆర్పీలుగా నియమించాలి

» అనియత విద్యా సూపర్‌వైజర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగులు



గజ్వేల్, జనవరి 4: అనియత విద్యా సూపర్ వైజర్లు, బోధకులుగా 2001 మార్చి 31 వరకు పనిచేసిన మాకు రాజీవ్ విద్యామిషన్ (సర్వ శిక్షా అభియాన్)నందు స్కూల్ కాంప్లెక్స్‌లో కోఆర్డినేటర్లుగా లేదా సీఆర్పీలుగా అవకాశం కల్పించాలి. ఉమ్మడి రాష్ట్రంలో సీఆర్పీలుగా అవకాశం కల్పించారు. జీవో 73 ప్రకారం 45 ఏళ్ల నిబంధనలతో మా ఉద్యోగాలు పోయాయి. సీఎం దయతలచి మాకు జీవనభృతి కల్పించాలి.

సమాజ సేవలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

యూత్ ఫర్ సేవా సంస్థ ద్వారా విద్యాభివృద్ధికి కృషి


యూత్‌ఫర్ సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, జనవరి 4: సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేస్తూనే సమాజం కోసం తమ వంతుగా కృషి చేయాలనే ఆలోచనతో మానవ సేవయే... మాధవ సేవ అనే స్ఫూర్తితో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. నేడు 6 వేల మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను సేవా రంగంలోకి దించి యూత్‌ఫర్ సేవా సంస్థను స్థాపించి మారుమూల ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరుకు చెందిన వెంకటేశ్వర మూర్తికి సేవ చేయాలనే ఆలోచన రావడంతో తన ఐదుగురు స్నేహితులతో కలసి యూత్ ఫర్ సేవ అనే స్వచ్ఛంద సంస్థను 2007లో బెంగూరులో స్థాపించారు. సమాజ హితమే తమ అభిమతంగా భావించి సంస్థను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ఆయన ప్రయత్నం చేసి 2011 హైదరాబాద్ కేంద్రంగా సంస్థ తన సేవా కార్యక్రమాలను చేపట్టింది. ఇంతింతై వటుడింతై అనే సామెత మాదిరిగా ఈ సంస్థ ద్వారా విద్యాభివృద్ధి, స్వచ్ఛభారత్, క్రీడా పోటీలు, విపత్కర పరిస్థితిలో సేవలు, కేరీర్ గైడెన్స్ గ్రామాల్లోని పాఠశాలలను దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో సేవా కార్యక్రమాలను ప్రారంభించిన యూత్‌ఫర్ సేవా, ఉమ్మడి మెదక్ జిల్లాలో జిన్నారం మండలం సోలక్‌పల్లి తో పాటు మారు మూల ప్రాంతమైన నారాయణఖేడ్‌లో 2013 ఒక్క పాఠశాలలో విద్యాసామాగ్రి పంపిణీ చేసి కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రస్తుతం నారాయణఖేడ్ ప్రాంతంలోనే 30 పైగా ప్రభుత్వ పాఠశాలల్లో లక్షల రూపాయలు వెచ్చించి విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది.

మట్టిలో మాణిక్యాలు, రాళ్లలో రత్నాలు దాగి ఉంటాయన్నట్టే, నిరుపేద విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తే తమ ప్రతిభా పాటవాలలో ఉన్నత స్థితికి చేరుతారని ఆశయంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇతర రంగాల్లో లక్షలాది రూపాయలు సంపాదిస్తున్న వారిలో ఏదో చేయాలన్న తపనతో ఏర్పడిన ఈ సంస్థ, హైదరాబాద్‌కు 150 కిలో మీటర్ల దూరంలోని నారాయణఖేడ్‌లో తన సేవల పరిధి పెంచి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయడం మొదలు పెట్టింది.

నారాయణఖేడ్ ప్రాంతంలో ముమ్మరంగా సామాజిక సేవలు

2013లో మొట్టమొదటి సారిగా సిర్గాపూర్ మండలం కడ్పల్ ఉన్నత పాఠశాలలో 25 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ ప్రారంభించి, తరువాత సంవత్సరం సంజీవన్‌రావుపేట, నాగ్‌ధర్, కడ్పల్, ర్యాకల్ పాఠశాలలో తన సేవలను విస్తరించింది.

యంగ్

పలు పాఠశాలలోని 50 మంది పేద విద్యార్థులను గుర్తించి వారికి స్కూల్ బ్యాగ్, నోటు పుస్తకాలు డిక్షనరీ తదితర విద్యాసామగ్రితో కూడిన 600 రూపాయల విలువ గల కిట్‌ను అందజేశారు. 2015 సంవత్సరంలో 10 పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌కిట్స్ అందజేశారు. 2016–17 లో 30 పాఠశాలలో విద్యార్థులకు రూ. 5 లక్షల విలువ గల వెయ్యి స్కూల్ బ్యాగ్ కిట్స్‌ను అందజేశారు. నిరాశ్రయులైన పేద విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. 1500 మంది 9వ తరగతి విద్యార్థులకు రూ. 2 లక్షల విలువ గల ఎఫెక్టివ్ ఇంగ్లీష్ లర్నింగ్ బుక్స్‌ను 25 ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేశారు. సృజనాత్మకతను పెంపొందించే కథలను 'స్టోరీ డే'నాడే 15 పాఠశాలలో సృజనాత్మకతతో కూడిన కథలను చెబుతు 1000 కథల పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ర్యాకల్, సంజీవన్‌రావుపేట, కడ్పల్, నాగ్‌ధర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రూ.2 లక్షల విలువ గల కంప్యూర్లను ఉచితంగా అందజేశారు. అదే మాదిరిగా తమ స్వంత ఖర్చులతో ఎన్ఎంఎంఎస్ పరీక్షల కోసం తాలుకా పరిధిలోని 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా శిక్షణతో పాటు లక్ష రూపాయల విలువైన పరీక్ష సామగ్రిని అందజేశారు. నాగ్‌ధర్‌లోని 19 మంది ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కాగా వారికి ప్రతి నెల రూ.500 చొప్పున 5 సంవత్సరాల పాటు ఉపకార వేతనాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తున్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ

అంగవైకల్యంతో బాధపడే వారికి తమ వంతు సహకారం అందించడమే లక్ష్యంగా 2016లో సరస్వతి శిశుమందిర్ నారాయణఖేడ్‌లో ఇద్దరు విద్యార్థులకు రూ.20 వేల విలువ గల వీల్ చైర్లను అందించారు. 2017లో రెండు లక్షల విలువైన మరో 20 వీల్ చైర్లను ఆయా గ్రామాల దివ్యాంగులకు అందజేశారు.


దివ్యాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

చిన్నారులకు క్రీడా పోటీలు

విద్యతో పాటు విద్యార్థి సర్వాంగిణి వికాసంతోనే తన భవిష్యత్తును తన లక్ష్యాన్ని సాధించగలడని భావించి 2016 ఫిబ్రవరిలో లక్ష రూపాయల ఖర్చుతో కడ్పల్ గ్రామంలో 'చిగురు' పేరిట 500 మంది విద్యార్థులకు కబడ్డీ, రన్నింగ్, జంపింగ్, రంగోళి, క్విజ్, యోగా, టాలెంట్ షో వంటి 12 అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. అదే మాదిరిగా ఇటీవల నారాయణఖేడ్ తహసీల్ గ్రౌండ్‌లో తాలుకా పరిధిలో 18 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు లక్షల రూపాయలతో 13 అంశాలలో 1200 మంది విద్యార్థులతో చిగురు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సోలార్ ల్యాంపులు, వాటర్ ఫిల్టర్, విద్యా సామగ్రి, గడియారాలు వంటి బహుమతులను అందజేశారు.

పర్యావరణ – స్వచ్ఛభారత్



యూత్‌ఫర్ సేవా సంస్థ సభ్యులు

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అనే విషయం బాల్యం నుంచే విద్యార్థికి అలవాటు పడేలా మట్టి వినాయకులను తయారు చేయడంలో ప్రత్యేక శిక్షణను 20 ప్రభుత్వ పాఠశాలలో ఇచ్చారు. మట్టి వినాయకుల తయారీ వలన విద్యార్థులలో సృజనాత్మక పెరుగడంతో పాటు సామాజిక జీవనంలో పర్యావరణ పరిరక్షణ తన బాధ్యతగా గుర్తించేలా ప్రోత్సహించారు. ప్రతి ఇంటికి ఒక్క మట్టి వినాయకుడిని విద్యార్థులచే ఉచితంగా అందించారు. స్వచ్ఛభారత్ పేరిట స్వచ్ఛపాఠశాల అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు ప్రతి విద్యార్థి ప్రతి ఇంటికో మొక్క నాటేలా ప్రోత్సహిస్తూ మొక్కల పంపిణీ చేశారు.

తమ సంపాదనలో కొంత సమాజ సేవకు అనే సంకల్పంతో తమ సేవలను యూత్‌ఫర్ సేవా బాధ్యులు ప్రారంభించారు. ఒకవైపు ఉద్యోగాలు చేస్తూనే మరో వైపు సమాజహితమైన కార్యక్రమాలు చేపట్టేందుకు ఆసక్తి చూపుతుండడంపై పలువురు వారిని అభినందిస్తున్నారు.

సేవ చెయ్యడం సంతృప్తినిస్తుంది



మారుమూల ప్రాంతంలో సామాజిక సేవలు చేయడం ఎంతో సంతోషం కలిగిస్తుంది. అందుకే హైదరాబాద్ నుంచి 150 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణఖేడ్‌కు యూత్‌ఫర్ సేవలు విస్తరించాం. రాబోవు రోజులలో మరిన్ని సేవలు చేస్తామన్నారు.

– అరుణాబాయి, యూత్‌ఫర్ సేవా బాధ్యులు

విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తాం



ఈ ప్రాంత విద్యార్థులలో పట్టుదల, చదువులపై ఆసక్తి ఉంది. ఇలాంటి విద్యార్థుల కోసం సంస్థ తరపున మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తాం. కెరీర్ గైడెన్స్, సైకాలజీ అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలపై విద్యార్థుల సంపూర్ణ అవగాహన కల్పిస్తూ మరింత ప్రోత్సహిం చడానికి కృషి చేస్తాం.

– ఈశ్వర్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

యూత్ ఫర్ సేవలు ప్రశంసనీయం



స్వచ్ఛదంగా విద్య సేవలో తమ వంతు కృషి చేస్తున్న యూత్ ఫర్ సేవా కృషి ప్రశంసనీయం. గత నాలుగు సంవత్సరాలుగా మా పాఠశాలను దత్తత తీసుకొని ప్రతి నెలకు ఒక్క సారి సందర్శిస్తున్నారు. అలాగే విద్యార్థులకు, పాఠశాలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహించడంపై వారికి ప్రత్యేక అభినందనలు.

– కోటగిరి సతీష్‌కుమార్, హెచ్ఎం

మా ప్రాంతాల్లో సేవకు ముందుకు రావడం గర్వకారణం



బెంగళూరు రైలు ప్రయాణంలో కలిసిన యూత్‌ఫర్ సేవా బాధ్యులకు నారాయణఖేడ్ ప్రాంత పరిస్థితులను వివరించా. వారు స్పందించి లక్షలాది రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పటి వరకు 15 లక్షల రూపాయలతో స్వంత ఖర్చులతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సేవలు విస్తరించడం ఈ ప్రాంత విద్యార్థులకు గొప్ప వరం.

– చంద్రశేఖర్, సామాజిక కార్యకర్త

ఎస్సీ కార్పొరేషన్ రుణాల అందజేత

పటాన్‌చెరు, జనవరి 4: ఎస్సీ యువత ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు సబ్సిడీ రుణాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను గురువారం పటాన్‌చెరు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చిట్కూల్‌కు చెందిన దుర్గయ్యకు 50 శాతం సబ్సిడీపై రూ.10 లక్షల విలువైన జైలో కారును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎస్సీ యువతకు రూ.60లక్షల సబ్సిడీ రుణాలు అందజేశామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలంయాదవ్, ఎంపీడీవో అనంతరెడ్డి పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

విహారయాత్రకని వెళ్లి జైలుకు!

- **గోవాలో కిష్టారెడ్డిపేట వాసుల అరెస్టు**
- **పార్కింగ్ విషయంలో తలెత్తిన గొడవ**
- **ప్రాణభయంతో గోవా వాసులను చితకబాదిన కిష్టారెడ్డిపేట వాసులు**

పటాన్ చెరు, జనవరి 4: గోవా విహారయాత్రకు వెళ్లిన 15 మంది కిష్టారెడ్డిపేట గ్రామస్థులను అక్కడి పోలీసులు అరెస్టు చేసి, జైలుకు తరలించారు. బాధితుల కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన కొందరు నాయకులు, యువకులు మొత్తం 20 మంది కలిసి సంవత్సరం డిసెంబర్ 31న నూతన సంవత్సర వేడుకల కోసం గోవా వెళ్లారు. 1న వారి వాహనం పార్కింగ్ విషయంలో అక్కడి స్థానికులతో ఘర్షణకు దాగారు. గోవా వాసులు కిష్టారెడ్డిపేట గ్రామస్థులపై దాడికి పాల్పడ్డారు. హోటల్ గదికి వెళ్లిన తర్వాత మరోమారు దాడి చేయడానికి అక్కడి స్థానికులు యత్నించగా, ప్రాణ భయంతో కిష్టారెడ్డిపేట వాసులు ఎదురుదాడికి దిగారు. ఈ ఘటనలో గోవా వాసులకు ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి తరలించారు. దీంతో మొత్తం 15 మంది కిష్టారెడ్డిపేట వాసులను గోవా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యానేరం కింద కేసు నమోదు చేసి రెండో తేదీన జైలుకు పంపారు. విహారయాత్రకు వెళ్లిన మరో ఐదుగురు ఘటన వివరాలను గ్రామస్థులకు తెలియజేశారు. అరెస్టైన వారిలో కిష్టారెడ్డిపేట మాజీ సర్పంచ్, టీఆర్‌ఎస్ నాయకుడు దేవానంద్, గ్రామస్థులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు. కాగా వారిని విడిపించేందుకు ఇక్కడి నుంచి కొందరు నాయకులు గురువారం గోవా తరలివెళ్లారు.

రక్షకుడే.. భక్షకుడు

- **అటవీ శాఖ బీట్ అధికారి ఇంట్లో అక్రమంగా టేకు కలప నిల్వ**
- **స్వాధీనం చేసుకున్న చేసుకున్న పోలీసులు**
- **కేసు నమోదు.. ఆటో సీజ్**



ఆటోలో తరలిస్తున్న టేకు కలపను స్వాధీనం చేసుకున్న అటవీ శాఖ అధికారులు

నారాయణఖేడ్, జనవరి 4: అటవీ శాఖ బీట్ అధికారి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేశామని నారాయణఖేడ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ నరేందర్, అటవీ శాఖ రేంజ్ అధికారి గణేష్ గురువారం తెలిపారు. నారాయణఖేడ్ అటవీ శాఖ కార్యాలయంలో బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శంకర్ ఇంట్లో టేకు కలపను అక్రమంగా నిల్వ చేసినట్లు జిల్లా అటవీ శాఖ అదికారికి సమాచారం అందడంతో ఆయన ఆదేశాల మేరకు బీట్ అధికారి ఇంటిని తనిఖీ చేశామన్నారు. శంకర్ ఇంట్లో కొన్ని టేకు దుంగలు లభించగా మరి కొన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నామని, మరిన్ని దుంగలు కార్పెంటర్ మల్లయ్యచారి వద్ద లభించాయన్నారు. లభించిన టేకు దుంగల విలువ రూ.30 వేల 224 ఉంటుందన్నారు. ఆటోను కూడా సీజ్ చేశామన్నారు. బీట్ అధికారి ఇంట్లో ఒక గదికి తాళం వేసి ఉందని, ఆ గదిలో కంగ్టి ఎంపీడీవో నివాసం ఉంటున్నందున ఆమె అందుబాటులో లేకపోవడంతో గదిని సీజ్ చేశామన్నారు. ఎంపీడీవో వచ్చిన అనంతరం ఆ గదిని కూడా తనిఖీ చేస్తామని వారు తెలిపారు. బీట్ అధికారితో పాటు కార్పెంటర్ మల్లయ్య చారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. ఈ విషయమై బీట్ అధికారి శంకర్ మాట్లాడుతూ టేకు కలపను అక్రమంగా నిల్వ చేయలేదని, నిబంధనల మేరకే తీసుకొచ్చానని తన వద్ద కొనుగోలు బిల్లులు ఉన్నాయన్నాడు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 41 మందికి జైలు

సంగారెడ్డి రూరల్, జనవరి 4: డ్రంకెన్‌డ్రైవ్‌లో జిల్లా వ్యాప్తంగా పట్టుబడిన వారికి జిల్లా ఏడీఎం కోర్టు న్యాయమూర్తి దేవీమానస జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారని సంగారెడ్డి ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరచగా కొందరికి ఒక రోజు మరికొందరికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. సంగారెడ్డి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన 13 మందిని కోర్టులో హాజరుపరచగా వారిలో ఐదుగురికి రెండు రోజులు, ఎనిమిది మందికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి ఇద్దరిని కోర్టులో ప్రవేశపెట్టగా వారికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురికి, ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధి నుంచి ఆరుగురిని కోర్టులో హాజరు పరచగా వారిలో నలుగురికి రెండు రోజులు, మరో ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి ఐదుగురిని హాజరుపరచగా వారిలో ఇద్దరికి రెండు రోజులు, మరో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. బీడీఎల్ బానూర్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి ఎనిమిది మందిని హాజరుపరచగా వారిలో నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, మరో నలుగురికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారని ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ వివరించారు.

మరో ఇద్దరికి జైలు

డిసెంబరు 31న సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులకు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి స్పెషల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇన్‌చార్జి అడిషనల్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారని పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. వాహన తనిఖీల్లో పట్టుబడిన ఎంబరి రమేష్, రాథోడ్ జీవన్‌ను గురువారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి తీర్పు వెలువరించారని సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఝరాసంగం, జనవరి 4: హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సతీష్(21) గురువారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన సతీష్ జీవితంపై విరక్తి చెంది 1వ తేదీన ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాలైన అతడిని జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

విద్యుదాఘాతంతో గడ్డి బండి దగ్ధం

హత్నూర, జనవరి 4: మండల పరిధిలోని మంగాపూర్ గ్రామ శివారులో విద్యుదాఘాతంతో గడ్డి బండి దగ్ధమైంది. మంగాపూర్ గ్రామానికి చెందిన మాధారం శ్రీనివాస్ వ్యవసాయ పొలంలో నుంచి ఎడ్లబండిలో గడ్డి నింపుకుని ఇంటికి తీసుకొస్తుండగా, గ్రామ సమీపంలోకి చేరుకోగానే వేలాడుతున్న విద్యుత్ వైర్లు తాకి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన శ్రీనివాస్ గడ్డి బండి నుంచి ఎడ్లను వదిలేసి పక్కకు జరిగాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌తో పాటు ఎడ్లు ప్రాణాలతో బయట పడగా, గడ్డి, బండి పూర్తిగా దగ్ధమైంది.

ఉద్రిక్తంగా ముత్తంగి గ్రామసభ

- **గ్రామస్తుడిని చెప్పుతో కొడతానన్న సర్పంచ్**
- **పంచాయతీ కార్యదర్శిని గుంజి కొడతానన్న గ్రామస్థుడు**

పటాన్‌చెరు రూరల్: గురువారం ముత్తంగి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర ఉద్రిక్తతతకు దారీతీసింది. ఎస్సీ కాలనీలో ఐదు సంవత్సరాలుగా సీసీ రోడ్డు నిర్మించకుండా జాప్యం వహిస్తున్నారని కాలనీకి చెందిన రామదాసు సర్పంచ్ కమలమ్మ కృష్ణను నిలదీశాడు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సర్పంచ్ కమలమ్మకృష్ణ రామదాసును చెప్పుతో కొడతానని హెచ్చరించింది. పంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడుతున్నారని ఒక్కొక్కరి దగ్గర ఒక్కో విధంగా మాట్లాడుతున్నారని రామదాసు తెలపడంతో కార్యదర్శి రామదాసుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అసహనానికి గురైన రామదాసు నిన్ను గుంజి పెట్టి కొడతా ఏమనుకుంటున్నావో అంటూ హెచ్చరించాడు. దీంతో గ్రామసభ ఇరువర్గాల మధ్య మాటల యుద్ధంతో ఉద్రిక్తంగా మారింది. అసలు ఆయకట్టే లేని ఎల్లకుంటకు మిషన్ కాకతీయ ద్వారా ఇప్పటివరకు రూ. 20 లక్షలు వెచ్చించి మట్టిని అక్రమంగా దోచుకున్నారని మాజీ ఎంపీటీసీ ఆంజనేయులుగౌడ్ ఆరోపించారు. దీనిపై ఎంపీటీసీ యాదయ్య, గ్రామ నాయకులు లింగారెడ్డి వీఆర్వోను నిలదీశారు. గ్రామంలో సమయానుకూలంగా తాగునీటి సరఫరా చేయడం లేదని వారు ఈవోను నిలదీశారు. ఈవో పనితీరు బాగాలేదని పలువురు గ్రామస్థులు గ్రామసభలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీరు సక్రమంగా సరఫరా చేయకుంటే అధికారులకు ఫిర్యాదు చేస్తామని పలువురు మహిళలు సైతం పంచాయతీ కార్యదర్శిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.



కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నాయకులు

2013 చట్టం ప్రకారం రైతులకు పరిహారం

•సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఆర్డీవో

జోగిపేట రూరల్, జనవరి 4 : జాతీయ రహదారి నిర్మాణంలో భూములను కోల్పోతున్న రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం అందించడం జరుగుతుందని సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గురువారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంది నుంచి అందోల్ మండల పరిధిలోని ఎర్రారం గ్రామం వరకు నూతనంగా ఏర్పాటు చేసే 161 జాతీయ రహదారి కోసం భూసేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రహదారి కోసం 15 గ్రామాలకు చెందిన దాదాపు 1,175 మంది రైతులకు సంబంధించిన 465 ఎకరాల భూమి అవసరమున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే మండల పరిధిలోని అల్మాయిపేట, సంగుపేట, డాకూర్, ఎర్రారం, రాంసానిపల్లి, గ్రామాలకు చెందిన రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు, అభ్యంతరాలను తెలుసుకున్నట్లు వివరించారు. ఇందులో వ్యవసాయంపై జీవనం సాగిస్తున్న మేము ఎలా బతకాలని కొందరు ప్రభుత్వం అందించే పరిహారం మరింతగా పెంచాలని ఇంకొందరు కోరారని ఆయన చెప్పారు. భూములను కోల్పోతున్న రైతులు ప్రభుత్వం అందించే పరిహారం విషయంలో కలెక్టర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. నోటీసులందిన ప్రతి రైతు తమ అభిప్రాయాలను 21 రోజుల్లో అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ రహదారి ప్రాజెక్టు మేనేజర్ రెడ్డయ్య, టెక్నికల్ మేనేజర్ హిందుమతి, కుర్షిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, ఆర్ఐ నహీమ్, నర్సింలు పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాల కోసం అడ్డదారి

సంగారెడ్డి అర్బన్, జనవరి 4 : సంగారెడ్డిలోని ఓడీఎఫ్ కాలనీలో ఓ విద్యాసంస్థ భవనంలో ఐటీఐ కళాశాల ఏర్పాటు కోసం యాజమాన్యం అడ్డదారులు తొక్కారు. ఓ విద్యా సంస్థ భవనంలోనే జూనియర్ కళాశాల, పాఠశాల కొనసాగుతుంది. అదే భవనంలో ఐటీఐ కళాశాల అనుమతి కోసం గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్నారు. గురువారం ఐటీఐ కళాశాలను పరిశీలించేందుకు అధికారులు రావడంతో పలు విషయాలు బట్టబయలయ్యాయి. ఐటీఐ కళాశాల అనుమతి పొందేందుకు యాజమాన్యం అదే భవనంలో కొనసాగుతున్న పాఠశాల, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించి కళాశాల అధికారులకు చూయించేందుకు అడ్డదారిలో ఏర్పాట్లు చేశారు. కళాశాలకు సెలవు ఎందుకిచ్చారన్న విషయాన్ని తెలుసుకునేందుకు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్లడంతో విషయం బట్టబయలైంది.

నత్తనడకన నాలా పనులు!

- **బొబ్బిలికుంట మరమ్మతులకు అడుగడుగునా అడ్డంకులు**
- **మరమ్మతు పనులకు రూ.5.30 కోట్లు విడుదల చేసినా ఫలితం శూన్యం**
- **నాలాలపై అడ్డగోలుగా ఇళ్ల నిర్మాణాలు**
- **వాక్‌వే నిర్మాణంలో నిలిచిపోయిన పనులు**



బొబ్బిలికుంట ఆయకట్టుకింద పూడుకుపోయిన నాలా

సంగారెడ్డి టౌన్, జనవరి 4 : సంగారెడ్డి పట్టణంలోని బొబ్బిలికుంట-మహబూబ్ సాగర్ చెరువుల మధ్యలో ఉన్న నాల్‌సాబ్‌గడ్డ, రిక్షాకాలనీలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరి అనేక ఇబ్బందులు ఎదురయ్యేవి. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలం వచ్చిందంటే ఇండ్లల్లో వర్షం నీరు చేరి భారీగా ఆస్తి నష్టం వాటిల్లేది. రెవెన్యూ అధికారులు వచ్చి కాలనీ వాసులకు ఆశ్రయం కల్పించి, బియ్యం సరఫరా చేయడం పరిపాటిగా మారింది. ఈ తంతు గత 15 ఏళ్లుగా జరుగుతున్నది. అయితే పట్టణ నడిబొడ్డులో ఉన్న బొబ్బిలికుంట కట్ట కింద నాలాలనూ ఆక్రమించి అడ్డగోలుగా ఇళ్లను నిర్మించుకున్నారు. దాంతో బొబ్బిలికుంట నుంచి తూము ద్వారా నాలాల నుంచి ఆయకట్టు కిందికి మహబూబ్ సాగర్‌కు వెళ్లాల్సిన నీరు నాలాలు అక్రమాలకు గురి కావడంతో కాలనీలోని ఇండ్లల్లోకి చేరుతున్నది. అడ్డగోలుగా ఇండ్లను నిర్మించడం వల్ల రిక్షాకాలనీ, నాల్‌సాబ్‌గడ్డ కాలనీలు ప్రతిసారి ముంపునకు గురవుతున్నాయి. నాలాలను పునర్నిర్మించి, శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చొరవతో మూడో విడత మిషన్ కాకతీయ కింద దేవునికుంట, బొబ్బిలికుంటల నాలాల పునర్నిర్మాణం కోసం రూ.5.30 కోట్లు విడుదలయ్యాయి.

పనులకు అడ్డంకులు

బొబ్బిలికుంట, దేవునికుంట అభివృద్ధితో పాటు నాలాల పునర్నిర్మాణం పనులకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ చెరువు పునరుద్ధరణ కోసం ప్రభుత్వం మిషన్ కాకతీయ కింద రూ.5.30 కోట్లు విడుదల చేసింది. టెండర్‌ను దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ మొదట్లో ఈ పనులను ఉత్సాహంగా చేపట్టారు. రెండు నెలల క్రితం బొబ్బిలికుంటపై మొరం వేసి వాక్‌వే పనులు చేశారు. అయితే నాలాల పునర్నిర్మాణం, తూములు, అలుగుల మరమ్మతుల విషయంలో రిక్షాకాలనీ, నాల్‌సాబ్‌గడ్డ కాలనీ వాసుల నుంచి అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఇండ్లను కూల్చివేసేందుకు గతంలోనే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మార్కింగ్ చేశారు.

నెల రోజులుగా నిలిచిపోయిన పనులు

బొబ్బిలికుంటపై మొరం వేసి వాక్‌వే పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నెలరోజులుగా పనులను నిలిపివేశారు. దాంతో ప్రభుత్వ ఆశయానికి గండి పడింది. బొబ్బిలికుంట, దేవునికుంటల నుంచి మహబూబ్ సాగర్ వరకు 650 మీటర్ల మేర నాలాల నిర్మాణానికి రూ.2.60 కోట్లు, మత్తడిలు, తూములు, కల్వర్డుల కోసం రూ.1.10 కోట్లు, కట్టల మరమ్మతులు, వాక్‌వేల నిర్మాణాలతో పాటు ఇతర పనులకు రూ.1.35 కోట్లు కేటాయించినట్టు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. ఈ పనులకు కొంత మంది అడ్డంకులు సృష్టించడంతో సదరు కాంట్రాక్టర్ నెల రోజులుగా పనులను నిలిపివేసినట్టు తెలిసింది. ఈ కుంట నుంచి మహబూబ్ సాగర్ వరకు 650 మీటర్ల నాలాలను 32 ఫీట్ల వెడల్పుతో నాలాలను నిర్మించాల్సి ఉంది. నాలాలపై అడ్డగోలుగా ఇండ్లు నిర్మించడం వల్ల 22 ఫీట్ల వెడల్పులో నాలాలను నిర్మించాలని అధికారులు నిర్ణయించినట్టు సమాచారం.

పిచ్చిమొక్కలతో నిండిపోయిన కుంటలు

ఈ రెండు కుంటలు పిచ్చిమొక్కలతో నిండిపోయి నిరాదరణకు గురయ్యాయి. రాజీవ్ పార్కు పక్కనే ఉన్న బొబ్బిలికుంటను ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్ది బోటింగ్‌ను ఏర్పాటు చేస్తామని ఐదేళ్ల క్రితం ప్రతిపాదనలు రూపిందించారు. గత పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ప్రక్రియకు మోక్షం వాటిల్లలేదు. దాంతో బొబ్బిలికుంట శిఖంలో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. మిగిలిన శిఖంతోపాటు ఎఫ్‌టీఎల్‌లో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి.

ఆయకట్టు భూముల్లో వెలసిన ఇళ్లు

దేవునికుంట, బొబ్బిలికుంటల నుంచి మహబూబ్‌సాగర్ చెరువు మధ్య ఉన్న ఆయకట్టు భూముల్లో నివాసగృహాలు వెలిశాయి. మాస్టర్ ప్లాన్, లే అవుట్లలో సక్రమంగా లేకపోవడంతో నాలాలు సైతం ఆక్రమణకు గురయ్యాయి. 48 ఎకరాల శిఖం కలిగిన బొబ్బిలికుంట ఆయకట్టు 68 ఎకరాలు ఉంది, దేవుని కుంటలో శిఖం 18 ఎకరాల విస్తీర్ణం ఉండగా 32 ఎకరాల ఆయకట్టు కలిగి ఉన్నట్టు ఇరిగేషన్ అధికారులు లెక్కలు చెబుతున్నారు. ఆయకట్టులో ఇండ్లు వెలిసినప్పటికీ అంతరించిపోయిన నాలాలను పునర్నిర్మిస్తే చెరువుల్లో భూగర్భ జలాలుపెరిగే అవకాశం ఉంది. అధికారులు పర్యవేక్షిస్తే మరమ్మతులు సకాలంలో పూర్తి అవుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అంధులపై సానుభూతి కాదు.. సాయం చేయాలి

- **దివ్యాంగులకు ప్రత్యేక శాఖ ఏర్పాటుకు యత్నం**
- **ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**
- **మీరు భగవత్ స్వరూపులు**
- **జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి**
- **ఘనంగా బ్రెయిలీ లూయీస్ 209వ జయంతి**



సంగారెడ్డి జడ్పీలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి రూరల్, జనవరి 4 : అంధులపై చూపాల్సింది సానుభూతి కాదు.. వారికి అవసరమైన సహాయం అందించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. బ్రెయిలీ లూయీస్ 209వ జయంతిని శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ వరకు ర్యాలీ నిర్వహించి బ్రెయిలీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జడ్పీలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అనే నినాదంతో మానసిక దివ్యాంగులు, అంధులకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ మానవతా ధృక్పథంతో ముందుకు రావాలని పేర్కొన్నారు. అందరితో పాటు అంధులు, దివ్యాంగులకు సమాన హక్కుల కల్పనకు 2009లో చట్టం తీసుకొచ్చి అమలు చేస్తున్నదని అన్నారు. దివ్యాంగులు, అంధుల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందేలా చూస్తామని, ఉద్యోగులు సొసైటీగా ఏర్పడి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తే ఇళ్లు నిర్మించుకునేందుకు రుణ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీ చైర్మన్‌తో చర్చలు జరిపి బస్‌పాస్‌లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందేలా చేస్తామన్నారు. మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.

మీరు భగవత్ స్వరూపులు

కళ్లు లేకున్నా అన్ని రంగాల్లో రాణిస్తున్న మీరు భగవత్ స్వరూపులని దివ్యాంగులనుద్దేశించి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ అన్నారు. అందరిలో ఒకరిగా అంధులకు గౌరవం ఇవ్వాలని పేర్కొన్నారు. చూపు ఉండి కూడా కొందరు అంధుల్లా వ్యవహరిస్తారన్నారు. బ్రెయిలీ లూయీస్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

అందరికీ అదర్శవంతులు


చూపు లేకపోయినా అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మీరు అందరికీ అదర్శవంతులని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆత్మవిశ్వాసంతో సకలాంగులకు ధీటుగా ఉద్యోగస్థులుగా, కళాకారులుగా అన్ని రంగాల్లో రాణిస్తూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రత్యేక గ్రంథాలయం ఏర్పాటు

అంధుల కోసం సంగారెడ్డిలో ప్రత్యేక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి 33 వేల గ్రంథాలను అందుబాటులో ఉంచామని స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారి మోతి అన్నారు. గతంలో ప్రభుత్వం దివ్యాంగులకు 50 శాతం సబ్సిడీలపై వాహనాలు అందించేవారని, కానీ ప్రస్తుతం ఉచితంగా వాహనాలను అందిస్తున్నదని వెల్లడించారు. 9 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేశామని, ఈ యేడాది 12 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. వికలాంగులు, సకలాంగులు వివాహం చేసుకుంటే రూ.లక్ష ప్రోత్సాహకం అందిస్తున్నదని అన్నారు. అనంతరం దివ్యాంగులను సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎం అండ్‌హెచ్‌ఓ గాయత్రీదేవి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భవానీ, బాలల సంరక్షణ అధికారి రత్నం, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మనోహర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్, టీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, అశోక్, చిల్వరి ప్రభాకర్ పాల్గొన్నారు

ఆటో స్టార్టర్లతో అనర్థాలే!

- దుబారా అవుతున్న కరెంట్ వాడకం
- తగ్గుముఖం పడుతున్న భూగర్భ జలాలు
- తొలగింపుపై అందని ప్రభుత్వ ఉత్తర్వులు
- 67,941 ఆటో స్టార్టర్లు ఉన్నట్టు లెక్కలు



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి : ఆటో స్టార్లర్లు.. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో ఇప్పుడు ఆటోస్టార్లర్లు చర్చనీయాంశమయ్యాయి. వ్యవసాయ బోరుబావులకు ఉన్న ఆటో స్టార్టర్ల వల్ల వృథాగా కరెంట్ వినియోగం కావడమే కాకుండా భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పడుతున్నాయి. అనర్థాలు కలిగిస్తున్న ఆటో స్టార్టర్లను తొలగించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నోటిమాటగా చెప్పినా ప్రభుత్వపరంగా ఉత్తర్వులు ఇంకా వెలువడలేదు. దాంతో ఆటో స్టార్టర్లను తొలగించే అంశంపై జిల్లాలోని విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోలేకపోతున్నారు.

67,941 ఆటోస్టార్టర్లు

జిల్లాలో 84,927 వ్యవసాయ బోరు బావులకు కరెంట్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 67,941 వ్యవసాయ బోరు బావులకు ఆటోస్టార్టర్లు ఉన్నాయి. ఇందులో అధికంగా జోగిపేట విద్యుత్ డివిజన్‌లో 24,511 ఆటోస్టార్టర్లున్నాయి. జహీరాబాద్ విద్యుత్ డివిజన్‌లో 23,650, సంగారెడ్డి డివిజన్ పరిధిలో 1,44,502, పటాన్‌చెరు డివిజన్ పరిధిలో 5,277 బోరు బావులకు ఆటోస్టార్లున్నాయి.

ఆటో స్టార్టర్లు ఎందుకొచ్చాయి?

ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయానికి రోజుకు 7 నుంచి 8 గంటల కరెంట్ సరఫరా చేసేవారు. ఈ సరఫరా కూడా ఎక్కువగా రాత్రి సమయాల్లోనే జరిగేది. కరంట్ ఉన్నప్పుడే బోరు మోటారు ఆన్ చేసి, వ్యవసాయానికి నీటిని అందేటట్టు చూసుకోవాల్సిన పరిస్థితి. రాత్రి సమయాల్లో పొలం దగ్గరే ఉండి, బోరుబావుల నుంచి పంటలకు నీటిని సరఫరా చేసుకోవడం రైతులకు ఇబ్బందిగా మారింది. దాంతో రైతులు మార్కెట్‌లోకి వచ్చిన ఆటోస్టార్టర్లను తెచ్చిపెట్టుకున్నారు. బోరుమోటార్ ఆటో స్టార్టర్‌ను కరంట్ లేని సమయంలో ఆన్ చేసి వచ్చేస్తే చాలు కరెంట్ వచ్చినపుడు ఆటోమెటిక్‌గా ఆన్ అయి పంటలకు నీటి సరఫరా జరుగుతుంది. కరంట్ సరఫరా నిలిచిపోగానే మోటారు ఆగిపోతుంది. ఆటోస్టార్టర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల రైతులు పొలం దగ్గర ఉండాల్సిన పని లేకుండా పోయింది.

ఇప్పుడేమిటి?

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి, టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కరెంట్ సమస్యపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. ఫలితంగా మూడేళ్ల తర్వాత వ్యవసాయానికి 24 గంటల కరంట్ సరఫరా మొదలయింది. దీని వల్ల నిజానికి ఆటోస్టార్టర్ల అవసరం లేకుండా పోయింది. కానీ గతంలో వ్యవసాయ బోరు బావులకు ఉన్న ఆటో స్టార్టర్లు అలాగే ఉండిపోయాయి. ప్రస్తుతం 24 గంటల కరెంట్ సరఫరా వల్ల చిన్న, సన్నకారు రైతులు పగటి సమయంలో ఆటోస్టార్టర్ ద్వారా బోరు బావుల నుంచి పంటలకు నీటిని అందిస్తున్నారు. పంటలకు సరిపోను నీటి సరఫరా జరగ్గానే మోటార్‌ను ఆఫ్ చేసుకుంటున్నారు. అయితే కొందరు మాత్రం ఇంకా రాత్రి సమయంలో ఆటోస్టార్టర్ ఆన్ చేసి ఇళ్లకు వచ్చేస్తున్నారు. రాత్రి అంతా బోరు మోటారు నడవడం వల్ల పంటలకు అవసరానికి మించి నీరు సరఫరా అవుతున్నది.

ఆటో స్టార్టర్లు అవసరం లేదు

–బుచ్చిరెడ్డి, సర్పంచ్, పన్యాల



ప్రస్తుతం 24 గంటల కరంట్ సరఫరా అవుతుండడంతో ఆటోస్టార్టర్లు అవసరం లేదు. గతంలో రాత్రి కరెంట్ సరఫరా వల్ల రైతులు బోరుబావుల వద్ద ఆటో స్టార్టర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు వాడితే నీరంతా వృథా అవుతుంది.

ఆటో స్టార్టర్లు అవసరమే

–దాతయ్య, రైతు, మాదారం

వ్యవసాయం చేసే రైతులకు ఆటోస్టార్టర్లు అవసరమే. పగటిపూట కరెంట్ అప్పుడప్పుడు వచ్చి పోతుంది. అందవల్ల పదే పదే పొలాలకు వెళ్లాల్సి వస్తున్నది. ఆటో స్టార్టర్లు తొలగిస్తే రాత్రుల్ల పంటలకు నీరు అందించేందుకు ఇబ్బందవుతుంది.

దీనివల్ల దుబారాగా కరంట్ వాడకం జరగడమే కాకుండా నీరు కూడా వృథా అవుతున్నది. భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయి. 24 గంటల సరఫరా వల్ల గతంలోకన్నా ఇప్పుడు రోజు 2 మిలియన్ యూనిట్ల కరెంట్ అధికంగా వినియోగమవుతున్నది. ఇక భూగర్భ జలాల విషయా నికి వస్తే గత నవంబరులో 12.1 మీటర్ల స్థాయిలో ఉండగా, డిసెంబరు నెలకు వచ్చే సరికి 1.1 మీటరు తగ్గి 11 మీటర్ల స్థాయికి పడిపోయింది. 24 గంటల కరంట్ వల్ల ఆటో స్టార్టర్ల ద్వారా వినియోగం ఇలాగే జరిగితే భూగర్భ జలమట్టం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి.

ఘనపురం ఆయకట్టుకు సింగూరు జలాలు

- ఎత్తిన గేట్లు సాయంత్రానికి మూసివేత
- 0.35టీఎంసీలు విడుదల

పుల్‌కల్ : ఘనపురం ఆయకట్టు పరిరక్షణకు గురువారం సింగూరు జలాలను విడుదల చేశారు. ఘనపురం ఆయకట్టుకు 4 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం మేరకు ప్రతీ ఏటా 4 టీఎంసీల నీటిని సింగూరు ప్రాజెక్టు నుండి విడుదల చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే యాసంగి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం దశల వారీగా 0.35 టీఎంసీల నీటిని విడుదల చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు 6, 7 నంబరు క్రస్ట్ గేట్లను 1.5 మీటరు ఎత్తి దిగువన గల మంజీర రిజర్వాయర్‌లోకి వదిలారు. యాసంగి సీజన్‌కు గాను ఘనపురం ఆయకట్టు పరిధిలో రైతులు వ్యవసాయ బోరుబావుల వద్ద వరి నారు పోసుకున్నారు. చాలా తక్కువ నీటి సామర్థ్యంగల ఘనపురం ఆనకట్టలో ఎక్కువ నీరు నిల్వ చేయలేని పరిస్థితి ఏర్పడింది. దాంట్లో భాగంగానే రైతులు దమ్ములు చేసుకునేందుకు తొలి విడత గా 0.35టీఎంసీలు విడుదల చేశారు. 0.35 టీఎంసీల చొప్పున జలాలను సాగుకు దశలవారీగా విడుదల చేయనున్నామని జిల్లా నీటి పారుదల అభివృద్ధి అధికారి పి.రాములుగౌడ్, ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బాలగణేష్ తెలిపారు. సింగూరు జలాలు విడుదలవుతున్నందున మంజీర నది తీర పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. దీంతో పాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దన్నారు. ఈ విషయాన్ని నదీ పరివాహక ప్రాంత గ్రామాల్లో దండోరా వేయించనున్నామన్నారు. ఇదిలావుండగా, సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపురం ఆయకట్టుకు నీటిని వదిలిన అధికారులు సాయంత్రానికి ఎత్తిన రెండు గేట్లను మూసివేశారు. దిగువకు క్రస్ట్ గేట్ల ద్వారా 13,372 క్యూసెక్కులు, జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం గేటు ద్వారా 1,265 క్యూసెక్కులు మొత్తం 14,997 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఘనపురం ఆయకట్టు పరిధిలో వరి నాట్లు వేసి కోతకు వచ్చే వచ్చేంత వరకు నీటి విడుదల కొనసాగుతూనే ఉంటుందని అధికారులు తెలిపారు.


ఊట్లలో భూములపై అధికారుల విచారణ

- సమగ్ర సర్వే చేయాలంటూ రైతుల డిమాండ్

జిన్నారం, జనవరి 4: ఊట్ల పరిధిలోని 859 సర్వే నంబరులో ఓ మహిళ పేరిట 1.14 ఎకరాల భూమి హక్కుదారుగా రెవెన్యూ రికార్డుల్లో చేర్చిన వైనంపై అధికారులు విచారణ చేపట్టగా, స్థానిక రైతులు సమగ్ర విచారణ కోసం డిమాండ్ చేశారు. ఊట్ల శివారులో 13 ఎకరాల భూమి ఉండగా, ఆ మొత్తానికి పట్టాదారులున్నా, గాలి దుర్గమ్మ పేరిట 1.14 ఎకరాలున్నట్లుగా రికార్డులో చేర్చారు. గ్రామస్థుల ఫిర్యాదుతో గురువారం సర్వేయర్ శివకుమార్ గ్రామాన్ని సందర్శించారు. వివాదాస్పద భూమి పరిశీలనకు వెళ్లగా, సమీపంలోని సోలక్‌పల్లి రైతులు సర్వేను అడ్డుకున్నారు. రెండు గ్రామాల పరిధిలోని అన్ని సర్వేనంబర్లపై విచారణ జరపాలని వారు డిమాండ్ చేయడంతో సర్వేయర్ వెనుదిరిగారు. కాగా సర్వే నంబరులో విస్తీర్ణం లేకున్నా అదనపు హక్కుదారును చేర్చిన విషయమై రెవెన్యూ అధికారుల తీరుపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం నాల్గు సర్వే నంబర్లుండగా, మిగులు భూమి ఉంటే దాన్ని 859లో చూపేందుకే కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. రికార్డులో నమోదు చేసిన మహిళ పేరును తొలగించాలని, లేకుంటే ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామని ఊట్ల సర్పంచ్ జింకల శివరాజ్ తెలిపారు.

హెచ్‌ఎంలూ నిర్లక్ష్యం వీడండి

- విద్యార్థుల సమాచారాన్ని 'వెబ్‌సైట్'లో నమోదు చేయండి
- సమన్వయంతో మంచి ఫలితాలు సాధించాలి
- కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాఠశాలలను సందర్శించాలి
- డీఈవో విజయకుమారి



ఆడిటోరియంలో సమావేశానికి హాజరైన హెచ్‌ఎంలు, సీఆర్పీలు, ఇన్‌సెట్‌లో డీఈవో

సంగారెడ్డి అర్బన్, జనవరి 4 : పాఠశాల, విద్యార్థుల సమాచారాన్ని సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయడంలో ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వీడాలని డీఈవో విజయకుమారి సూచించారు. సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎఫ్‌ఏ–1, ఎఫ్‌ఏ–2, ఎస్‌ఏ–2, ఎస్‌ఏ–1 మార్కులు, చైల్డ్ ఇన్ఫో యూడైస్‌లో ఆధార్ వివరాల నమోదు, శాల సిద్ధిలో పాఠశాలల సమాచారాన్ని ఈనెల 10వ తేదీలోగా నమోదు చేయాలని ఆమె సూచించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పూర్తి బాధ్యత తీసుకుని వెబ్‌సైట్‌లో పాఠశాలల పూర్తి వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించి యుద్ధప్రాతిపదికన వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. సీఆర్పీలు కూడా వివరాల నమోదుకు సహకరించాలని ఆమె సూచించారు. అందరి సమన్వయంతో ఖాళీలు పూర్తి చేసి మంచి ఫలితాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బీసీ విద్యార్థుల్లో ఉపకులం వివరాలు సేకరించాలని సూచించారు. మొబైల్ యాప్‌లో పాఠశాల వివరాలు ఖచ్చితంగా నిక్షిప్తం చేయాలన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలని సూచించారు. పదవ తరగతిలో మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈనెల 5,6 తేదీల్లో జిల్లాలోని పాఠశాలల్లో సీసీఈ, ఎల్‌ఈపీ కార్యక్రమ అమలు తీరుపై రాష్ట్ర తనిఖీ బృందాలు సందర్శించనున్నాయని, పాఠశాల రికార్డులు సక్రమంగా అప్‌డేట్ చేసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. పాఠశాలలకు విడుదలైన గ్రాంటు వివరాలు వివరించారు. అనంతరం ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన యూసీలను సమర్పించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ ఆఫీసర్ లింబాజీ, ఎస్‌ఎస్‌ఏ సెక్టోరియల్ అధికారులు మంగీలాల్, ప్రశాంత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

'అభివృద్ధికి దోహదపడాలి'

సంగారెడ్డి అర్బన్, జనవరి 4 : స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి ద్వారా సబ్సిడీ నిధులను మంజూరు చేయడం జరిగిందని బ్యాంకర్లు నిరుద్యోగ యువత సహకరించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కేశురామ్ కోరారు. సంగారెడ్డిలోని కార్యాలయంలో గురువారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2015–16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 337 మంది లబ్ధిదారులకు సంబంధిత బ్యాంకు ఖాతాలలో నిధులు జమ చేశామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీకాంతారావు, మండల అభివృద్ధి అధికారులు, ఆయా బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి

♦ పటాన్‌చెరు ♦ అమీన్‌పూర్ ♦ రామచంద్రాపురం ♦ జిన్నారం ♦ గుమ్మడిదల ♦ అందోలు ♦ పుల్‌కల్ ♦ వట్‌పల్లి ♦ మునిపల్లి ♦ హత్నూర

హలో ఆంధ్రజ్యోతి
ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9848832009
చందాదారుడిగా చేరేందుకు, పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
9885343119

మీ ప్రాంత సమస్యలను, మీరు చూసిన విశేషాలను మా విలేకరులకు చెప్పేందుకు కాల్ చేయండి. లేదా సమాచారాన్ని ఈ నంబర్లకు వాట్సప్ చేయండి

పటాన్‌చెరు	8121170800
రామచంద్రాపురం	9348444777
జిన్నారం	9391609768
గుమ్మడిదల	9493935957
జోగిపేట	9491177788
పుల్‌కల్	9440495249
వట్‌పల్లి	9948009342
మునిపల్లి	9440521776
హత్నూర	9603366087

ఎమ్మెల్సీకి ఘన సన్మానం

జిన్నారం, జనవరి 4: ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజు పుట్టినరోజు సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు ఆయనను సన్మానించారు. గురువార టీఆర్ఎస్ యువత జిల్లా అధ్యక్షుడు వెంకటేశంగౌడ్, వివిధ గ్రామాల కార్యకర్తలు ఎమ్మెల్సీ రాజును కలిసి సన్మానించారు.

10న వ్యాస రచన పోటీలు

పుల్‌కల్, జనవరి 4: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని బీసీ యువజన సంఘం అధ్వర్యంలో మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహిస్తామని యువజన సంఘాల సమితి మీడియా కో ఆర్డినేటర్ ఇందూరి మోహన్ తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో 10వ తేదీన విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి 18న బహుమతులను ప్రదానం చేయనున్నామన్నారు. ఆసక్తి ఉన్న పాఠశాల విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటాలని ఆయన కోరారు.

టీపీయూఎస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జిన్నారం, జనవరి 4: తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం వార్షికోత్సవం సందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం జిన్నారంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. 7న హైదరాబాద్‌లో సంఘం 10వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తామని, ప్రైవేటు ఉద్యోగులందరు హాజరు కావాలని ఆయన కోరారు.

ఘనంగా పడిపూజ

పటాన్‌చెరు, జనవరి 4: పటాన్‌చెరు మండలం ఐలాపూర్ సర్పంచ్ రవి అధ్వర్యంలో గురువారం అయ్యప్ప పడి పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. పటాన్‌చెరు జడ్పీటీసీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడీల శ్రీకాంత్‌గౌడ్ హాజరై పూజలు నిర్వహించారు.

'డబుల్ బెడ్‌రూం నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తాం'

పటాన్‌చెరు రూరల్, జనవరి 4: చిట్కుల్ గ్రామంలో వంద డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేస్తామని సర్పంచ్ సుంకరి రవీందర్ తెలిపారు. గ్రామంలో డబల్ బెడ్ రూం నిర్మాణాలు చేపట్టనున్న స్థలాన్ని ఆయన గురువారం అధికారులతో కలసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామానికి వంద డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామంలో ఉన్న పేదలను గుర్తించి అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూం ఇళ్లు కేటాయిస్తామన్నారు. స్థలాన్ని పరిశీలించిన అధికారులతో పాటు సర్పంచ్ వెంట వార్డుసభ్యులు మనీలా శ్రీశైలం, ఆంజనేయులు, యాదయ్య, అజ్జు, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

ఎకరానికి రూ.45లక్షల పరిహారం

- దేశ చరిత్రలో ఇదే గరిష్ఠం
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి
- రూ.22.5 కోట్ల చెక్కుల పంపిణీ

రామచంద్రాపురం, జనవరి 4: ఐటీ సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వానికి భూములు తిరిగిచ్చిన అసైన్డ్ రైతులకు ఎకరాకు రూ.45 లక్షల పరిహారం చెల్లించడం దేశ చరిత్రలో ప్రథమమని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఐటీ సంస్థల ఏర్పాటుకు మండలంలోని ఉస్మాన్‌నగర్ ప్రభుత్వ సర్వే నంబరు 30లోని అసైన్డ్ భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించిన 50 మంది రైతులకు నష్ట పరిహారంగా ఎకరాకు రూ. 45 లక్షలు చొప్పున 22.5 కోట్ల చెక్కులను తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రైతులకు 24 గంటల కరెంట్, సాగుకు ఎకరానికి రూ. 4 వేలు, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ దేశంలో కేసీఆర్ చరిత్ర సృష్టిస్తున్నారని కొనియాడారు. రైతులకు అందజేసిన పరిహారంతో మరో ప్రాంతంలో భూములు కొనుగోలు చేయాలని సూచించారు. అర్హులైన స్థానిక నిరుద్యోగులకు నూతనంగా ఏర్పడనున్న ఐటీ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. రికార్డుల పరిశీలన ద్వారా పరిహారం పొందని రైతులకు త్వరలోనే పరిహారాన్ని అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షుడు యాదగిరియాదవ్, సర్పంచ్ కల్పనశ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్యాంరావు, మాజీ సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో సుధీర్ కుమార్, రామచంద్రాపురం కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్, నాయకులు శ్రీనివాస్, రాములు, తలారి విష్ణు ముదిరాజ్, పెంటయ్య, ఉమేశ్వర్, రాజు, వినోద్ పాల్గొన్నారు.



ఉస్మాన్ నగర్ సర్పంచ్ కల్పనాశ్రీనివాస్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

అక్రమ వెంచర్‌లో కూల్చివేతలు

పటాన్‌చెరు, జనవరి 4: బీరంగూడ పరిధిలో అక్రమ లేఅవుట్‌లో నిర్మించిన రోడ్లను, డ్రైనేజీని పంచాయతీ సిబ్బంది గురువారం ధ్వంసం చేశారు. హెచ్‌ఎండీఏ అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిలో వెంచర్ వేసి అక్రమంగా రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి ప్లాట్లు విక్రమయిస్తున్నారన్న సమాచారంతో అమీన్‌పూర్ ఈవో శ్రీనివాస్‌రావు నేతృత్వంలో సిబ్బంది లేఅవుట్‌ను ధ్వంసం చేశారు. రోడ్లకు ట్రెంచ్‌లను తవ్వించడంతో పాటు, డ్రైనేజీ, ప్లాట్ల హద్దురాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ హెచ్‌ఎండీఏ అనుమతులు లేకుండా వ్యవసాయ భూముల్లో లేఅవుట్‌లు వేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్లాట్లు కొనుగోలు చేసి వినియోగదారులు మోసపోవద్దని ఆయన సూచించారు. అక్రమ లేఅవుట్లు వేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈవో శ్రీనివాస్‌రావు హెచ్చరించారు.

హామీలు నిలబెట్టుకోలేని టీఆర్ఎస్ ప్రభుత్వం

- జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాట శ్రీనివాస్‌గౌడ్

పటాన్‌చెరు, జనవరి 4: ఇచ్చిన హామీలు నెరవేర్చని టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాట శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. బీరంగూడకు చెందిన సుమారు మూడువందల మంది యువకులు ఆయన సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీలో చేరిన యువతకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్ధానాన్ని నిలబెట్టుకోలేదన్నారు. దళితులకు మూడెకరాలు, మైనార్టీల రిజర్వేషన్లు, డబుల్ బెడ్‌రూం హామీలను గాలికి వదిలారని ఆరోపించారు. గత ఎన్నికల్లో సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని ఓట్లు దండుకున్నారని, వచ్చే ఎన్నికల్లో వారి ఆటలు సాగవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కోటేశ్వరావు, శ్రీనివాస్‌రావు, లింగంగౌడ్, ప్రసాధరావు, ప్రకాష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బీరంగూడలో భారీ ర్యాలీ నిర్వహించారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న కాటశ్రీనివాస్‌గౌడ్

రేపు భారతీనగర్‌కు మంత్రి హరీశ్ రాక

- రూ.10.23 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

రామచంద్రాపురం, జనవరి 4: జీహెచ్ఎంసీ పరిధిలోని భారతీనగర్ 111 డివిజన్‌లో శనివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పాల్గొంటారని ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. గురువారం భారతీనగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పటాన్‌చెరు, శేరిలింగంపల్లి నియోజకవర్గాల డివిజన్ పరిధిలో రూ.10.23 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారన్నారు. సాయంత్రం ఎల్ఐజీలోని వాటర్ ట్యాంక్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ఆధ్వక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వరరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హాజరుకానున్నారన్నారు. సమావేశంలో కార్పొరేటర్ అంజయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ కుమార్‌గౌడ్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పరమేష్ యాదవ్, నవీన్, ఎల్ఐజీ కాలనీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలకపాత్ర పోషించాలి'

పటాన్‌చెరు రూరల్: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ కీలకపాత్ర పోషించాలని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక టీవోటీ సరెడ్డిగారి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో భాగంగా ఎంపిక చేసిన అంశాలపై శిక్షణనిచ్చేందుకు ఆయన గురువారం ముత్తంగి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. మరో టీవోటీ శ్రీనివాసులుతో కలిసి గ్రామజ్యోతి, స్వయం సహాయక బృందాల సభ్యులను ఎంపిక చేసి పలు అంశాలపై శిక్షణ ఇవ్వడంతోపాటు గ్రామస్థులకు పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కాగా ఈ కార్యక్రమ నిర్వహన తీరును పరిశీలించిన జిల్లా శిక్షణ మేనేజర్ భాగయ్య హర్షం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న చంద్రారెడ్డి

వ్యర్థాల పారవేతను అడ్డుకున్న నాయకులు

జిన్నారం, జనవరి 4: బొల్లారం మోట్లవానికుంటలో పరిశ్రమల ఘన వ్యర్థాల పారవేతను టీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. గురువారం మోట్లవానికుంటలో గ్రానైట్ పరిశ్రమ వ్యర్థాలను తీసుకొచ్చి పారవేస్తుండగా టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మంతరెడ్డి, ఆయన అనుచరులు అడ్డుకున్నారు. అనంతరం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి వాహనాన్ని అప్పగించారు. స్థానిక కుంటల్లో కొందరు అక్రమార్కులు పరిశ్రమ ఘన వ్యర్థాలను పారవేసి కబ్జాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని హన్మంతరెడ్డి డిమాండ్ చేశారు.

టీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

పుల్‌కల్, జనవరి4: శివంపేట గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిరియాల రాములును అందోలు ఎమ్మెల్యే బాబూమోహన్ బుధవారం రాత్రి పరామర్శించారు. రాములు తల్లి మిరియాల కిష్టమ్మ ఈ నెల ఒకటిన అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం రాత్రి ఆయన నివాసానికి ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించి ఓదార్చారు. లక్ష్మీసాగర్ గ్రామ పంచాయతీ పరిసర లంబాడ తండాలకు చెందిన పూనిబాయి, రుక్కిబాయి, దాస్సీబాయి, లక్ష్మీబాయి, శోభబాయి, జానకీబాయికి ఒక్కొక్కరికి రూ.75,116 విలువైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు అలీం, శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోవర్ధన్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడు దర్శన్‌రెడ్డి, నాయకులు పల్లె సంజీవయ్య, మంతూర్ గోపాల్, కలాలి ఈశ్వర్‌గౌడ్, మాణిక్యరెడ్డి, శివంపేట మాజీ ఎంపీటీసీ సభ్యుడు పట్లోళ్ల సదానందారెడ్డి, మాజీ సర్పంచ్ మిరియాల విఠల్, నాయకులు దేవుని గోపాల్, నత్తి దుర్గయ్య, శ్రీశైలం, అశోక్, శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

10న ముగ్గుల పోటీలు

సంగారెడ్డి అర్బన్, జనవరి 4: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 10, 11వ తేదీల్లో సంగారెడ్డి డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పతంగులు, ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర, కార్యదర్శి బంగారు కృష్ణా తెలిపారు. ఈ పోటీల కరపత్రాన్ని గురువారం పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10న తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 11 గంటలకు పతంగుల పోటీలు, 11న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు.

తెలుగు మహాసభలో ప్రతిభ చాటిన ప్రత్యూషకు బహుమతి

హత్నూర, జనవరి 4: హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన తెలుగు మహాసభల్లో ప్రతిభ చాటిన పదో తరగతి విద్యార్థి ప్రత్యూషకు ప్రభుత్వం నుంచి బహుమతి అందినట్లు హెచ్‌ఎం జయలక్ష్మి తెలిపారు. హత్నూర కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థి ప్రత్యూష కవిత్వ రచనలో మూడో ర్యాంక్ సాధించింది. కాగా ఆమె ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం ప్రోత్సహకంగా బహుమతిని పాఠశాలకు పంపగా, గురువారం విద్యార్థికి అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు.

మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలి

» జిల్లా ప్రాజెక్టు అధికారి యాదయ్య

హత్నూర, జనవరి 4: గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రాజెక్టు అధికారి యాదయ్య అన్నారు. హత్నూర ఐకేపీ కార్యాలయంలో ఆయా గ్రామాల వీవోఏలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీనిధి, బ్యాంకు లింకేజీల ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఉపాధి పొందుతున్న విధానాలపై పరిశీలించాలని సూచించారు. అంతేకాకుండా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా మహిళా సంఘాలు కూడా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీజీఎం బాల్‌రాజ్, ఏపీఎం యాదయ్య, సీసీలు మహేశ్, నేహరున్నిసా, కల్పన, నాగరాణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇల్లు కూల్చివేత

» అధికార పార్టీ నాయకులే కారణమంటున్న బాధితులు
» న్యాయం చేయాలని వేడుకోలు





కూల్చేసిన ఇల్లు, రోధిస్తున్న వృద్ధురాలు

సంగారెడ్డి రూరల్, జనవరి 4: తాను ఎంతో కష్టపడి కొండాపూర్ మండలం మల్కాపూర్ చింతల్ సమీపంలో స్థలాన్ని కొనుగోలు చేసి నిర్మించుకుంటున్న ఇంటిని అధికార పార్టీకి చెందిన పాలకులు దౌర్జన్యంగా జేసీబీతో కూల్చేశారని ఓ వృద్ధురాలు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డి ఇంద్రకాలనీకి చెందిన వృద్ధురాలు లలితాబాయి సర్వే నంబర్ 395లో 1994సంవత్సరంలో 300 వందల గజాల స్థలాన్ని కొనుగోలు చేసి షాపునకు అనువైన ఇల్లు నిర్మించుకున్నారు. ఆ స్థలం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉన్నందున అనుమతులు ఇచ్చి 4-7-8,24,5,బీ,1 ఇంటి నంబర్‌ను కేటాయించారు. 2012లో అమిరోద్దిన్ అనే వ్యక్తి తమ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారని, తన కుమారుడిపై దాడి చేసి స్థలంలోకి రావొద్దని బెదిరించాడని లలితాబాయి తెలిపారు. 2014లో కోర్టుని ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. అయినా తమపై వారు బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్థలాన్ని అక్రమించే వారికి మున్సిపల్ పాలకులు అండగా నిలిచారని మున్నీరయ్యారు. తమ షాపులను కూల్చి ఆస్తి నష్టం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

సంగారెడ్డిలో ఎన్‌సీడీ సర్వే

సంగారెడ్డి అర్బన్, జనవరి 4: సంగారెడ్డిలో గురువారం ఎన్‌సీడీ సర్వే ప్రారంభమైంది. 30 ఏళ్లు దాటిన వారిలో కేన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత వ్యాధుల నివారణ కోసం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించింది. ఇందులో భాగంగా పట్టణంలోని సోమేశ్వరవాడలో ప్రతి ఇంట్లో 30ఏళ్లు దాటిన వారికి స్ర్కీనింగ్ చేశారు. కార్యక్రమంలో మార్క్స్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ ఆర్గనైజర్ ఉదయశ్రీ, ఏఎన్ఎం రాధిక, ఆశావర్కర్ షాహిన్, ఎంపీహెచ్‌వోలు ఝాన్సీ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం

జోగిపేట రూరల్, జనవరి 4 : అధికారులు గైర్హాజరు కావడంతో అందోల్ మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ విజయలక్ష్మి సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధిక శాతంలో అధికారులు గైర్హాజరు కావడంతో సభ్యులు మండిపడ్డారు. గతంలో నిర్వహించిన సమావేశంలో కూడా అధికారులు సమస్యల పరిష్కారానికి హామీలు ఇచ్చినప్పటికీ తిరిగి అవే సమస్యలు పునరావృతమైనట్లు సభ్యులు తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్ స్పందించి అధికారుల వివరాలను పై అధికారులకు నివేదిస్తామన్నారు. ప్రధానంగా విద్యుత్, రెవెన్యూ సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. రెవెన్యూ సమస్యలను తర్వాతి సమావేశంలోగా పరిష్కరించేలా చర్యలు తీససుకుంటానని తహసీల్దార్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తేనే పనులు సజావుగా జరుగుతాయని అన్నాసాగర్ గ్రామ సర్పంచ్ రాములు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల దృష్టికి తీసుకురావాలని చెప్పగా.. రాములు ఉపాధి హామీ కంటే వ్యవసాయ పనులకు వెళ్తేనే రెట్టింపు స్థాయిలో డబ్బు వస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ విషయాన్ని కూడా పైఅధికారులకు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ శ్యామమ్మ, ఎంఈవో క్రిష్ణ, పీహెచ్‌సీ వైద్యులు నృపెన్ చక్రవర్తి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో టీమాస్ నేతల ధర్నా

» డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని నాయకుల డిమాండ్



సంగారెడ్డిలోని డంపింగ్ యార్డు వద్ద ధర్నా చేస్తున్న టీమాస్ ఫోరం నాయకులు

సంగారెడ్డి రూరల్, జనవరి 4: సంగారెడ్డిలో నెలకొన్న డంపింగ్ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులను కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదని టీమాస్ ఫోరం పట్టణ చైర్మన్ మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలోని డంపింగ్ యార్డు వద్ద టీమాస్ ఫోరం నాయకులు గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బాబానగర్, ఎల్‌బీ నగర్, నేతాజీ నగర్, కట్టకొమ్ము, నలందనగర్, రాంచెంద్రారెడ్డి కాలనీల్లో చెత్త డంప్ చేసి కాల్చడం వల్ల ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, ఎమ్మెల్యేకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వెంటనే డంప్ యార్డు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీమాస్ ఫోరం పట్టణ కన్వీనర్ మహబూబ్ ఖాన్, నాయకులు యాదవరెడ్డి, మల్లీశ్వరి, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

'గోదాం పనుల్లో నాణ్యత కరువు'

సదాశివపేట రూరల్, జనవరి 4: మండలంలోని ఎన్కెపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న గోదాం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగమవుతుందని ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి బాబుమియా గురువారం విమర్శించారు. సంబంధిత అధికారులు కమీషన్లకు కక్కుర్తిపడి పనుల్లో నాణ్యత లేకున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నత్తనడకన సాగుతున్న గోదాం నిర్మాణం పనులను వేగవంతం చేసి, నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫసల్‌వాది తండాలో తాగునీటి సమస్య

సంగారెడ్డి రూరల్, జనవరి 4: పక్కనే మంజీర నది ఉన్నా ఉన్నా ఫసల్‌వాది తండా వాసులు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని టీమాస్ ఫోరం జిల్లా నాయకులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు టీమాస్ ఫోరం నిర్వహించే సర్వేలో భాగంగా గురువారం ఫసల్‌వాది తండాలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండా వాసులకు తాగేందుకే నీళ్లు లేవని, సాగుకు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని, తండాలో మురుగు కాల్వలు, సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి టీమాస్ పోరాటం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో టీమాస్ ఫోరం నాయకులు నాగేష్, రమేష్, తాండా వాసులు సీతారాంనాయక్, బహుసింగ్, కిషణ్, విజయ్, సోని, చాంది పాల్గొన్నారు.

'26లోగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి'

కొండాపూర్, జనవరి 4 : మల్కాపూర్‌లో 26వ తేదీలోగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి గ్రామాన్ని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మల్కాపూర్ గ్రామాన్ని ఎట్టి పరిస్థితుల్లో సంగారెడ్డి మున్సిపాలిటిలో చేర్చొద్దని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమావేశంలో ఈవో పీఆర్డీ నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ రాములు, సభ్యులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, విజయ బ్యాంక్ మేనేజర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యానికి పాల్పడితే కఠిన చర్యలు

» సంగారెడ్డి ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్
» 'బుల్లెట్ల' సైలెన్సర్ల తొలగింపు



బుల్లెట్ వాహనం నుంచి తొలగించిన సైలెన్సర్‌తో సీఐ సంజయ్‌కుమార్

సంగారెడ్డి అర్బన్, జనవరి 4: సంగారెడ్డిలోని పలు బుల్లెట్ ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేశారు. ఈ వాహనాల వల్ల శబ్ద కాలుష్యం ఏర్పడుతున్నదని వచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డిలో 18 బులెట్ వాహనాలను అదుపులోకి తీసుకుని వాటిలో 9వాహనాల సైలెన్సర్లను మెకానిక్ సహాయంతో తొలగించారు. వాహన చోదకులు ఇష్టాను సారంగా బులెట్ వాహనాలకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేస్తామన్నారు. పట్టణంలో నిరంతరం తనిఖీలు నిర్వహించి శబ్ద కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటామని సీఐ సంజయ్‌కుమార్ తెలిపారు.

7న నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు

సంగారెడ్డి రూరల్, జనవరి 4: నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు 7వ తేదిన నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు యాదారెడ్డి, ఇసాముద్దిన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలు సంఘం కేంద్ర అధ్యక్షుడు గంగాధర్ నేతృత్వంలో స్థానిక కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయన్నారు.

టీపీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

సదాశివపేట, జనవరి 4: టీపీఆర్టీయూ డైరీ, 2018 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చింతాప్రభాకర్ గురువారం సదాశివపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అమరకుల లచ్చిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, నాయకులు చంద్రారెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మీనర్సమ్మ, అంజిరెడ్డి, నరసింహారెడ్డి, కనకరాజు, డెబోరా తదితరులు పాల్గొన్నారు.

నందికందిలో ఎన్ఎస్ఎస్ శ్రమదానం

సదాశివపేట రూరల్, జనవరి 4: సదాశివపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మండలంలోని నందికంది లోని శ్రీరామలింగేశ్వర ఆలయ పరిసరాల్లో గురువారం శ్రమదానం చేసి పిచ్చిమొక్కలను తొలగించారు. గొల్లగూడెంలోని రోడ్డు, మురికి కాల్వలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజన్‌గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు విష్ణువర్ధన్‌రెడ్డి, దస్తయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

హలో ఆంధ్రజ్యోతి
ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9493229939, 9703018478
చందాదారుడిగా చేరేందుకు,
పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
8978271844

మీ ప్రాంత సమస్యలను,
మీరు చూసిన విశేషాలను
మా విలేకరులకు
చెప్పేందుకు కాల్ చేయండి.
లేదా సమాచారాన్ని ఈ
నంబర్లకు వాట్సప్ చేయండి

నారాయణఖేడ్ 9440133141
మనూరు/నాగల్‌గిద్ద 9440880867
కంగ్టి 9949845583
కల్హేర్/సిర్గాపూర్ 9440881345

చకచకా మరుగుదొడ్ల నిర్మాణం

» జనవరి 26 నాటికి లక్ష్యం పూర్తి చేసేందుకు కసరత్తు



చౌకన్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్డి

కంగ్టి, జనవరి 4: బహిరంగ మల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దడంకోసం ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులు మండలంలో ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణాల్లో వెనుకబడి ఉన్న కంగ్టి మండలంలో నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు అధికారులు విస్తృతంగా గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఇంతకాలం మరుగుదొడ్ల నిర్మాణంపై ఆసక్తి చూపని ప్రజలు ఇప్పుడిప్పుడే ముందుకొస్తున్నాయి. చౌకన్‌పల్లి, నాగూర్(కె), నాగూర్(బి), భీంరా, రాంతీర్థ్, నాగన్‌పల్లి, గరిడేగాం, తదితర గ్రామాల్లో పనులు చకచకా సాగుతున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణాలను సర్పంచులు సైతం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండడంతో జనవరి 26 నాటికి లక్ష్యం పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. రాసోల్‌లో ఈ పాటికే వందశాతం నిర్మాణాలు పూర్తికాగా మిగతా గ్రామాల్లోనూ పనులు సాగుతున్నాయి. ఇంతకాలం మరుగుదొడ్డి నిర్మించుకున్నా తమకు సకాలంలో బిల్లులు రావని లబ్ధిదారులు ఆందోళన చెందేవారు. కానీ ప్రస్తుతం కాంట్రాక్టర్లే గంపగుత్తగా నిర్మింప చేసి ఇస్తుండడంతో ప్రజలు సైతం ముందుకొచ్చి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వందశాతం నిర్మించడమే లక్ష్యం



బహిరంగ మలవిసర్జన లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు గాను వందశాతం మరుగుదొడ్ల నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకున్నాం. గ్రామంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నాం. జనవరి 26 నాటికి లక్ష్యం పూర్తి చేస్తాం.

– జగదేవిరాజుపాటిల్, సర్పంచ్

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

కంగ్టి, జనవరి 4: మండల పరిధిలోని తడ్కల్‌లో గురువారం ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంధులకు అక్షరాలను ప్రదానం చేసిన మహోన్నత వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని ఎన్పీఆర్డీ జిల్లా సహాయ కార్యదర్శి రుస్తుం జలీల్ పేర్కొన్నారు. బ్రెయిలీ 209 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల దివ్యాంగులు పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధిలో మహిళలే కీలకం'

కల్హేర్, జనవరి 4: గ్రామాల అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని కల్హేర్ ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. గ్రామజ్యోతి క్రియాశీలక కమిటీల శిక్షణలో భాగంగా సిర్గాపూర్ మండలంలోని అంతర్గాం గ్రామానికి చెందిన కమిటీలకు కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం శిక్షణ ఇచ్చారు. ఇందులో ఎంపీడీవో మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు గ్రామాభివృద్ధిలో పాలు పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ శిక్షణలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. కార్యక్రమంలో టీవోటీ దేవయ్య, పొదుపు సంఘాల మహిళలు, గ్రామజ్యోతి క్రియాశీలక కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

8 నుంచి శివ్‌రావు షెట్కార్ క్రికెట్‌టోర్నీ

నారాయణఖేడ్, జనవరి 4: సోమవారం 8 నుంచి నారాయణఖేడ్‌లో దివంగత స్వాతంత్ర్య సమర యోధుడు శివ్‌రావు షెట్కార్ స్మారక క్రికెట్ టోర్నీని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ఎన్టీసెల్ మండల అధ్యక్షుడు హన్మంతు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు ఈనెల 6న సాయంత్రం 5 లోపు పట్టణంలోని లక్ష్మీ ఫోటో స్టూడియోలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అదే రోజున సాయంత్రం డ్రా తీస్తామన్నారు. పూర్తి వివరాలకు 9440880850, 9491448250, 9440498217 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ

నారాయణఖేడ్, జనవరి 4: నారాయణఖేడ్ పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం బాధ్యులు సత్యనారాయణ, ఇటీవల అకస్మికంగా మృతి చెందడంతో జహీరాబాద్ మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుమారుడు శ్రీనివాస్‌తో సత్యనారాయణ మృతికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి శంకరయ్యస్వామి, నాయకులు శ్రీనివాస్ షెట్కార్ ఉన్నారు.

'వ్యక్తిగత ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం'



పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి ప్రశాంత్

కంగ్టి, జనవరి 4: ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రశాంత్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కంగ్టిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, తడ్కల్‌లో జాతీయ క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై సర్పంచులు, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు చేపట్టి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని పనులను సక్రమంగా నిర్వహించగలుగుతామన్నారు. వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విఠల్‌జాదవ్, ఎంఈవో మల్లేశం, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీహెచ్‌సీ సిబ్బంది, గాళన్న, నారాయణరెడ్డి, చంద్రబాబు, విజయలక్ష్మి, సంగీత, కమల, శోభ పాల్గొన్నారు.

పాఠశాలకు దారి ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఖాజాపూర్ పాఠశాలకు నీటి కాలువపై పైపువేసి దారి ఏర్పాటు చేసిన దృశ్యం

కల్హేర్/సిర్గాపూర్, జనవరి 4: సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లేందుకు సక్రమంగా దారి లేక పోవడంతో గురువారం విద్యాశాఖ అధికారులు రహదారి ఏర్పాటు చేశారు. పాఠశాలకు దారేది అనే శీర్షిక గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వార్తకు స్పందించిన విద్యాశాఖాధికారులు పాఠశాలకు వెళ్లే దారిలో నీరు ప్రవహించే కాలువపై పైపు వేసి మట్టి పోశారు. తాత్కాలికంగా విద్యార్థులకు చేరుకునేందుకు కష్టం కాకుండా చర్యలు చేపట్టినట్లు ఎంఈవో శంకర్ తెలిపారు. విద్యార్థులు పడుతున్న కష్టాలు 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తేవడంతో ఈ చర్యలు చేపట్టినట్లు శంకర్ తెలిపారు.

'రాజీవ్‌చౌక్ వరకు ఆర్టీసీ బస్సులు కొనసాగించాలి'

నారాయణఖేడ్, జనవరి 4: నారాయణఖేడ్ పట్టణంలో ఆర్టీసీ బస్సులను రాజీవ్‌చౌక్ వరకు కొనసాగించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. వెంకటేశం కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను రాజీవ్‌చౌక్ వరకు కాకుండా బస్టాండుకే పరిమితం చేస్తున్నారని, దీంతో అనేక గ్రామాల ప్రజలు పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అర్ధరాత్రి, తెల్లవారుజామున బస్సులు ఎక్కడానికి ప్రయాణికులు అవస్థలకు గురవుతున్నారని, అందువల్ల బస్సులను రాజీవ్‌చౌక్ వరకు కొనసాగించాలన్నారు. దశాబ్దాలుగా బస్సులు రాజీవ్‌చౌక్ వరకు కొనసాగిస్తున్నారని, ప్రస్తుతం ఏక పక్షంగా బస్సులను రద్దు చేయడం దారుణమన్నారు. దీంతో ఆర్టీసీకి నష్టం వస్తుందని అంతే కాకుండా ప్రయాణికులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల రాజీవ్ చౌక్ వరకు బస్సులు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

'పాఠశాలల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు కృషి చేయాలి'

కంగ్టి, జనవరి 4: పాఠశాలల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు కృషి చేయాలని మండల విద్యాధికారి మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రమైన కంగ్టిలో ఎస్ఎంసీ చైర్మన్‌లు, సభ్యులు, ప్రధానోపాధ్యాయులకు విధులు – బాధ్యులు అనే అంశంపై నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలల్లో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.



ఎస్ఎంసీల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంఈవో మల్లేశం

సాయిబాబా ఆలయంలో పేదలకు చీరల పంపిణీ



'ఖేడ్' సాయిబాబా ఆలయం ఆవరణలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, జనవరి 4: పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయం ఆవరణలో గురువారం దివంగత మునిగాల పెంటయ్య, కిష్టమ్మ దంపతుల స్మారకార్థం వారి కుమారులు మునిగాల మాణిక్ ప్రభు, వీరేశలింగంలు నిరుపేదలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఏసురెడ్డి, వీరయ్య, రఘుపటేల్, మనోహర్, వీరేశం సేట్, కాశీనాథ్, క్రిష్ణమూర్తి, రాజు సేట్, జగదీశ్వర్‌రెడ్డి ఉన్నారు.

లయన్స్‌ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



విజయ్‌సాగర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న పీసీసీ సభ్యులు, ఎంపీపీ సంజీవరెడ్డి, వెంకట్ సాగర్

మనూరు, జనవరి 4: మనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దివంగత ఉపాధ్యాయుడు విజయ్‌సాగర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన పీసీసీ సభ్యుడు, ఎంపీపీ సంజీవరెడ్డి, వెంకట్‌సాగర్‌లు విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ విజయ్ ఉపాధ్యాయుడిగా విధి నిర్వాహణలో మనూరు పాఠశాలలో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి తన శాయశక్తులుగా కృషితో మంచి పేరును తెచ్చుకున్నారన్నారు. ఆయన ఈ రోజు మన మధ్య లేక పోయిన ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడు గుర్తుండి పోతాయన్నారు. లయన్స్ క్లబ్ చైర్మన్ మారుతిరెడ్డి, ఎంఈవో నాగారం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ బాధ్యులు మహేశ్‌కుమార్, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పట్టుబడిన నెమలి అటవీ సిబ్బందికి అప్పగింత

కల్హేర్, జనవరి 4: అటవీ ప్రాంతంలో నెమలిని కుక్కలు వెంటాడుతుండగా రహదారిపై నుంచి వెళ్తున్న యువకులు కుక్కల బారి నుంచి నెమలిని రక్షించి అటవీశాఖ సిబ్బందికి అప్పగించిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. మండల పరిధిలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన రమేష్, జబ్బార్, అనే యువకులు మాసాన్‌పల్లి నుంచి కల్హేర్‌కు వస్తుండగా మాసాన్‌పల్లి వాగు సమీపంలో నెమలిని కుక్కలు తరుముతున్నట్లు గుర్తించిన యువకులు నెమలిని కాపాడారు. అప్పటికే గాయపడిన నెమలిని తీసుక వెళ్లి కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో యువకులు అప్పగించారు. ఎస్ఐ ఏడుకొండలు అటవీ శాఖ సిబ్బందిని పిలిపించి నెమలిని అప్పగించారు. యువకుల తీరుపై ఎస్ఐ అభినందించారు.

మందుబాబులకు అడ్డాగా ప్రయాణ ప్రాంగణం



అపరిశుభ్రంగా మారిన న్యాల్‌కల్ ప్రయాణ ప్రాంగణం

న్యాల్‌కల్, జనవరి 4: ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన ప్రయాణ ప్రాంగణం మందుబాబులకు అడ్డగా మారి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా తయారైంది. రెండు దశబ్దాల క్రితం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో 10లక్షల రూపాయలతో ప్రయాణ ప్రాంగణం నిర్మించారు. ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారి మందుబాబులకు అడ్డగా మారింది. రెండు దశబ్దాల క్రితం నారాయణఖేడ్ డిపోకు చెందిన అధికారులు ఈ ప్రయాణ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందు నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో ఉన్న న్యాల్‌కల్ మండలం పునర్విభజనలో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గంలో కలిసిపోయింది. దీంతో అటు నారాయణఖేడ్, ఇటు జహీరాబాద్ డిపోలకు చెందిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రాంగణమంతా చెత్తాచెదారంతో నిండిపోయింది. ప్రాంగణం ఆవరణలో మద్యం దుకాణం ఉండడంతో సాయంత్రం అయిందంటే మద్యం ప్రియులు ప్రాంగణంలో వాలిపోతారు. అర్ధరాత్రి వరకు అక్కడే తిష్టవేసినా పట్టించుకునే వారు లేరు. ప్రాంగణాన్ని శుభ్రం చేసే వారు లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణీకులు నానాఅవస్థలు పడుతున్నారు. మరుగుదొడ్లను శుభ్రం చేసే వారు లేకపోవడంతో మరుగుదొడ్లు దుర్వాసన వెదజల్లుతున్నాయి. ప్రాంగణ పరిసరాలంతా మోకాలిలోతు గుంతలు, చెత్తాచెదారంతో దుర్గంధంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసిందంటే ప్రాంగణంలోకి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణీకులు, విద్యార్థులు అటు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. చెత్తాచెదారం మధ్యనే విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణ ప్రాంగణాన్ని పట్టించుకుని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

న్యాల్‌కల్‌లోని బస్టాండ్‌ను అధికారులు పట్టించుకోకపోవడంతో అపరిశుభ్రంగా మారింది. రాత్రి వేళలో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. బస్టాండ్ ఆవరణ మొత్తం చెత్తచెదారంతో నిండిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరుగుదొడ్ల నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో అవి శిథిలావస్థకు చేరాయి.

– బస్వరాజ్, న్యాల్‌కల్

ఆలుగడ్డ పంటపై 'పొలంబడి'



ఆలుగడ్డ పంటపై అవగాహన కల్పిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త

ఝరాసంగం, జనవరి 4: మండల పరిధిలోని బోరెగావ్ గ్రామంలో గురువారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఆలుగడ్డ పంటపై రైతులకు పొలంబడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గాయత్రి మాట్లాడుతూ రైతులు ఆలుగడ్డ పంటకు తెగుళ్లు సోకకుండా జీవామృతం, పంచగావ్య వంటి సేంద్రియ పిచికారి మందులను ఉపయోగించుకోవాలన్నారు. ఈ పంట రైతులకు తక్కువ కాలవ్యవధిలలో రావడంతో తెగుళ్లు ఎక్కువగా సోకే అవకాశం ఉందన్నారు. అధిక దిగుబడి రావాలంటే ఆలు విత్తనం విత్తకముందు దుక్కిలో సేంద్రియ ఎరువులైన పశువుల పేడ, కోళ్ల ఎరువును ఉపయోగించుకోవాలన్నారు. పంటకు దోమ ఉధృతి అరికట్టడానికి పసుపురంగు జిగురు ఎరలను పెట్టించాలన్నారు. రెక్కల పురుగు ఉనికి గుర్తించడానికి పంటలో ట్రాప్‌లను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ బీటీఎం శ్రీచరణ్, ఏటీఎం అజ్మత్, స్వాతి, ఏఈవో రేణుక, రైతులు నర్సింలు, బశెట్టి, ప్రకాష్ పాల్గొన్నారు.

బాగా చదువుకుంటేనే బంగారు భవిష్యత్

» ఎమ్మెల్యే కౌసర్ మోహియొద్దీన్



సమావేశంలో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియొద్దీన్

కోహీర్, జనవరి 4: విద్యార్థులు బాగా చదువుకుంటేనే బంగారు భవిష్యత్ ఉంటుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియొద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన కోహీర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో గురువారం పదో తరగతి చదువుతున్న ఉర్దూ మీడియం విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలంటే కష్టపడి చదువుకోవాలన్నారు. విద్యార్థులు గురువులు, తల్లిదండ్రులను గౌరవించి బుద్ధిగా చదవాలన్నారు. వచ్చే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. దేశభవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో నానాల్‌నగర్ కార్పొరేటర్ నసీరొద్దీన్, ఎంఐఎం మండల అధ్యక్షుడు మొహ్మద్‌రఫీ, ఎంఐఎం జహీరాబాద్ అధ్యక్షుడు లుక్మాన్, వాజిద్, విద్యార్థులు పాల్గొన్నారు.

'సేంద్రియ ఎరువులతో పంటలను సాగుచేయాలి'

రాయికోడ్, జనవరి 4: సేంద్రియ ఎరువులతో పంటలను సాగు చేసుకుని ఆర్థికంగా లబ్ధిపొందాలని మండల వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని జంబ్గీ(కె) గ్రామంలో పరంపరాగత్ కృషి వికాష్ యోజన పథకం కింద గ్రామంలోని 50మంది రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులంతా సేంద్రియ వ్యవసాయ సాగుపై మొగ్గుచూపాలని ఆయన సూచించారు. భూసార పరీక్షలను విధిగా నిర్వహించుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయంతో భూసారం దెబ్బతినకుండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ఒకే పంట కాకుండా నాలుగు రకాల పంటలను సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవీన్‌కుమార్, హన్మగొండ, బక్కన్న, ప్రశాంత్‌రెడ్డి, బస్వరెడ్డి, మల్లన్న, శ్రీశైలం, ఆనంద్, విఠల్, లాలప్ప, దేవదాస్, మాణిక్‌గొండ, నన్నెసాబ్, నీలకంఠయ్యస్వామి పాల్గొన్నారు.

'అక్రమ నిర్మాణాలను తొలగించాలి'

జహీరాబాద్, జనవరి 4: మొగుడంపల్లి మండలంలోని భవానమ్మపల్లెలో ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని బీజేపీ నాయకులు గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవానమ్మపల్లెలో గల శివాజీ ఆలయానికి ఎదురుగానే ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ఆలయంలోకి వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందన్నారు. అక్రమ నిర్మాణాలను తొలిగించే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని వారు పేర్కొన్నారు. సుమారు గంట పాటు ఆర్డీవో కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ విషయమై ఆర్డీవో కార్యాలయ అధికారులు స్పందిస్తూ త్వరలోనే సమస్య పరిష్కరించేలా కృషి చేస్తామని హామీనివ్వడంతో వారు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధీర్‌బండారి, పూలసంతోష్, విశ్వనాథ్‌యాదవ్, ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్త, బస్వరాజ్‌పాటిల్, సోమఅనిల్, భవానమ్మపల్లె గ్రామస్థులు పాల్గొన్నారు.

'వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి'

జహీరాబాద్, జనవరి 4: ఏఎన్‌ఎంలు గ్రామాల వారిగా వివరాలను వారికి ఇచ్చిన ట్యాబ్‌లలో పకడ్బందీగా నమోదు చేయాలని జాతీయ హెల్త్ కమిషన్ జిల్లా ఇన్‌చార్జి జగన్నాథ్‌రెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డివిజన్ ఏఎన్‌ఎంలకు ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల వారిగా ఉన్న ఏఎన్‌ఎంలు గ్రామాల్లో గర్భిణుల వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేసినట్లయితే ముందు ఇబ్బందులు ఉండవన్నారు. అలాగే పుట్టిన బిడ్డలకు ఏడాదిన్నర పాటు ఇంజక్షన్లు ఇవ్వడానికి సులువుగా ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు ఏఎన్‌ఎంలు పర్యవేక్షిస్తూ గర్భిణుల వివరాలే కాకుండా బాలింతలు, చిన్నారుల వివరాలను కూడా నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలను నమోదు చేయడంతో తగిన సమాచారం మన ట్యాబ్‌లలో నిక్షిప్తంగా ఉంటుందన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



అంధ ఉపాధ్యాయుడు రమేశ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాయికోడ్, జనవరి 4: అంధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాయికోడ్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అంధ ఉపాధ్యాయుడు రమేష్‌కు జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షుడు ఇందూరి కృష్ణ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇందూరి కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే తలమానికంగా ఉన్న రమేశ్ విద్యార్థులకు ఎంతో మెరుగైన విద్యను బోధిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ రోజుల్లో ఇలాంటి ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, శ్రీనివాస్, రాములు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

సబ్సిడీపై టార్పాలిన్లు

కోహీర్, జనవరి 4: అవసరమున్న రైతులకు 50శాతం సబ్సిడీపై టార్పాలిన్లను పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ అన్నారు. 2,500రూపాయల విలువ చేసే టార్పాలిన్‌ను 50శాతం సబ్సిడీపై 1,250రూపాయలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. టార్పాలిన్లు అవసరమున్న రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు 1,250రూపాయల డీడీని యూనియన్ క్వాలిటీ ప్లాస్టిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ పేరుతో తీసి జహీరాబాద్ పట్టణంలోని ఏడీఏ కార్యాలయంలో అందజేసి టార్పాలిన్లను పొందవచ్చన్నారు.

'ఉద్యమకారులకు సముచిత స్థానం'

జహీరాబాద్, జనవరి 4: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కృషి చేసిన ఉద్యమకారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తున్నారని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి జంగంగారి సురేశ్ అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. కేసీఆర్ హయాంలో అందరికి సముచిత న్యాయం లభిస్తుందని ఆయన గుర్తు చేశారు. గురువారం హైదరాబాద్‌లో నూతనంగా ఎన్నికైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రాయికోడ్, జనవరి 4: మండల పరిధిలోని సింగితం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్‌పాటిల్, డి.విఠల్, జిల్లా ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షుడు కిష్టయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాపురావు జోషి, నాయకులు రాజేశ్వర్, చంద్రశేఖర్, గురుప్రసాద్, ఖాజా పాల్గొన్నారు.

ప్రారంభమైన శివమాలధారణ

ఝరాసంగం, జనవరి 4: దక్షిణకాశీగా ప్రసిద్ధిచెందిన శ్రీకేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివమాలధారణలను భక్తులు స్వీకరించారు. ఆలయ అర్చకులు వారిచే ఆలయ గర్భగుడిలోని పార్వతీపరమేశ్వర్లకు ప్రత్యేక పూజలను చేయించి మాలలను వేశారు. శివభక్తులు ఆలయ మండపంలో పూజలు నిర్వహించారు. శివమాలధారణలు వేసుకునేందుకు సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

అనుబంధాల కలయిక ఆప్యాయతానురాగాల వేదిక

▸ ఆత్మీయ సమ్మేళనంతో మళ్లీ అల్లుకుంటున్న బంధం ▸ కుటుంబసభ్యులను ఒకే చోటుకు చేరుస్తున్న సరికొత్త కార్యక్రమం
▸ దూరమైన బంధాలను దగ్గర చేస్తున్న 'ఫ్యామిలీ గెట్ టూ గెదర్' పార్టీలు

మెదక్ రూరల్, జనవరి 4 : అమ్మ, నాన్న, తాతయ్య, నానమ్మ, అన్న, వదిన, అక్క, చెల్లి, తమ్ముడు, బాబాయి, చిన్నమ్మ ఇలా ఒకప్పుడు ఇళ్లంతా సందడిగా ఉండే ఉమ్మడి కుటుంబాలు ఎన్నో కనపడేవి. కానీ నేడు చిన్నకుటుంబాలే ఎక్కువ. దీంతో కుటుంబాలు మధ్య దూరం పెరిగిపోతోంది. పలుకరించుకునే సమయం లేకుండా గడిపేస్తున్నారు. దగ్గర నుంచి వస్తున్నా ఆత్మీయులు అన్న విషయాన్ని కూడా నేటి తరం గుర్తించలేకుండా ఉన్నారు. దూరమవుతున్న బంధాలను దగ్గర చేసేందుకు సరికొత్త వేదికలు సిద్ధమవుతున్నాయి. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో కుటుంబసభ్యులంతా ఒక చోటకు చేరుతున్న సంస్కృతి పెరిగిపోతున్నది. ఒకే వంశ వృక్షం నుంచి కొమ్మలుగా విడిపోయిన కుటుంబాలు కలిసిపోయేందుకు ఈ 'ఫ్యామిలీ గెట్ టూ గెదర్'లు ఉపయోగపడుతున్నాయి. ఇటీవల కాలంలో పెరిగిపోతున్న ఆత్మీయ సమ్మేళనాలపై ప్రత్యేక కథనం.

చుట్టాలంతా ఒక చోట చేరారంటే అదో సందడి. చిన్నమ్మవాళ్లు ఏం చేస్తున్నారు.. పెద్దోడు ఎక్కడ ఉంటున్నాడు.. అందరూ కులాసాయేనా.. ఊర్లో కబుర్లు ఏమిటీ.. ఒకటేమిటి ఎన్నో ముచ్చట్లు గుర్తుచేసుకుంటారు. కబుర్లన్నీ చెబుతూ కలిసి భోజనం చేసి రోజంతా సంతోషంగా గడిపే కాలం కనుమరుగైంది. మొబైల్ ఫోన్, వీడియో కాల్స్ వచ్చిన తర్వాత ఇంటికి బంధువుల రావడం తగ్గిపోయింది. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత దగ్గర పెరిగిపోయిందని భావిస్తున్నా.. ఆత్మీయ బంధాలు దూరమవుతున్నాయి. ఉద్యోగం, వ్యాపారం పలు కారణాలతో జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలు దాటిపోతున్నారు. ఎవరి పనుల్లో వారు బీజీ అవుతున్నారు. కలిసి గడిపే క్షణాలు రావడం లేదు. బంధువుల ఇంట్లో పెళ్లంటే అప్పట్లో ఉండే సందడి అంతా ఇంతా కాదు. కానీ పెళ్లిళ్ల ఫంక్షన్‌హాల్‌కు తరలడంతో ఇంటికైనా వచ్చి వెళ్లడం తగ్గిపోయింది. పెళ్లిల్లోనూ దగ్గర వారితో మాట్లాడే తీరికా లేకుండా పోయింది. వందలాదిగా వచ్చిన పెళ్లివారిలో ఒకరిగా వెళ్లి అక్షింతలు వేసి సాయంత్రానికి తిరుగు ప్రయాణమవుతున్నారు. దగ్గరగా భావిస్తున్న వారంతా ఎంత దూరంగా మారుతున్నారో ఒక్కసారి ఆలోచిస్తే అర్థమవుతుంది. వ్యాపారాలు, పిల్లల చదువుల పేరుతో ప్రతి ఒక్కరూ సొంత ఊరిలో సొంత వారితో గడపలేని పరిస్థితులు వచ్చాయి. మరి ఎలా అందరం కలవాలంటే అన్న ఆలోచనలోనే పుట్టింది గెట్ టూ గెదర్. ఇటీవల కాలంలో కుటుంబ సభ్యులంతా ఒక్క చోట చేరి సందడి చేస్తున్న సరికొత్త వేదిక.

పెరుగుతున్న సమ్మేళనాల సంస్కృతి

ఇంటిపేరు ఒక్కటే.. కానీ దగ్గరగా లేని బంధం. దీంతో ఇటీవల కాలంలో వంశ వృక్షం పేరుతో కలిసిపోయే కార్యక్రమాలు చాలా వరకు పెరిగిపోతున్నాయి. పెళ్లిళ్ల, ఫంక్షన్లలో కలిసినా అంతగా కలిసిపోయే సమయం లభించకపోవడంతో ఇలాంటి వేదికను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలాంటి వాటి వల్ల దూరంగా ఉన్న బంధాలు దగ్గర కావడంతో పాటు పిల్లలకు కూడా అనుబంధాల విలువ అర్థమవుతున్నది. బంధాలను మరిచిపోవడం, పరాయివారుగా మారుతున్న కాలం నుంచి ఆప్యాయతానురాగాలను పెంపొందించేందుకు ఈ సమ్మేళనాలు ఉపయోగపడుతున్నాయని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వేదికలు కొత్తగా అనిపించినా మారుతున్న కాలంలో అందరూ కలవడం అనేది కొంత ఉత్సాహాన్ని తెస్తుంది. మా వారు అన్న దృక్పథంతో పాటు అంతా మన కుటుంబం అనే భావన పెరిగిపోతుంది.



కొత్త ఫ్యామిలీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు (ఫైల్)

ఒకే వేదికపైకి

కుటుంబం అంటే అమ్మా నాన్న, పిల్లలే కాదు. ఎన్నో తరాలతో ముడిపడిన అనుబంధం. కుటుంబ బంధాలను ఒకే వేదికపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల మెదక్ జిల్లా కేంద్రంలో కుటుంబ ఆత్మీయ కలయిక జరిగింది. చిన్నశంకరంపేట మండలం కొండాపూర్‌కు చెందిన 'కొత్త' కుటుంబం మెదక్ పట్టణంలో స్థిరపడ్డారు. ఆ కుటుంబంలో కొత్త వెంకయ్యకు ముగ్గురు కుమారులు. శంకరయ్య, గౌరయ్య, రామకిష్టయ్య. వారి పిల్లల్లో కొత్త భూపతి 70 ఏళ్లు ఉన్నారు. కానీ ఆ వంశానికి సంబంధించిన వారు పట్టణంలోనే ఉన్నా వారి మధ్య బంధుత్వం అంతగా లేదు. కానీ వారందరినీ ఒకే వేదికకు తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిపోయిన కొత్త వెంకయ్యకు చెందిన కుటుంబ సభ్యులంతా 200 మంది వరకు ఉన్నారు. కొత్త వారికి సంబంధించిన వారితో పాటు వారి ఇళ్లల్లో నుంచి పెళ్లి చేసుకొని వెళ్లిన ఆడపడుచులను కూడా పిలిచి గెట్ టూ గెదర్ నిర్వహించారు. అందులో 150 మంది వచ్చి తమ ఆత్మీయతను పంచుకున్నారు. మెదక్ బూర్ల కుటుంబమూ ఆత్మీయత సమ్మేళనంతో అనుబంధాన్ని పంచుకున్నారు. హైదరాబాద్‌లోని ఓ గార్డెన్స్‌లో సుమారు 100 మంది కుటుంబ సభ్యులు కలిసి సందడిగా గడిపారు. హవేళిఘణపూర్ మండలం సర్ధనకు చెందిన అయిత కుటుంబీకులు కూడా వేదికను ఏర్పాటు చేసుకుని బంధువులందరితో కలిసి సందడి చేశారు.

పలకరిస్తుంటే కళ్లల్లో నీళ్లు తిరిగాయి



పూర్వం ఉమ్మడి కుటుంబంలో పెద్ద కుటుంబాలు ఉన్నప్పుడు సంతోషంగా ఉండేది. మా కాలంలో ఇంటిల్లిపాదికి వంట చేస్తేనే పండగాలా ఉండేది. ఎప్పుడు ఎవరో ఒక్కరు రావడం.. ప్రతి రోజూ ఇళ్లంతా సందడిగా ఉండేది. అంతా పట్టణాల్లోకి వచ్చిన తర్వాత ఎవరికి వారు అన్నట్లుగా మారిపోయింది. సొంత కుటుంబీకులు కూడా దూరం అన్నట్లుగా మారిపోయింది. కానీ మా కుటుంబానికి చెందిన వారంతా ఒక్కచోటికి వచ్చి ఆత్మీయంగా పలకరిస్తుంటే కళ్లల్లో నీళ్లు వచ్చాయి. ఇదీ మా కుటుంబం అని గర్వంగా ఉంది. మళ్లీ ఆ రోజులు రావాలంటే ఇలాంటి వేదికలు పెరగాలి.

— కొత్త భూపతి, మెదక్



బూర్ల కుటుంబం ఆత్మీయ సమ్మేళనంలో అందరూ కలిసి దిగిన ఫొటో (ఫైల్)

రోజంతా సందడే సందడి

ఎక్కడెక్కడో స్థిరపడిపోయిన కుటుంబ సభ్యులంతా మళ్లీ కలిసిన క్షణాలను సంతోషంగా భావిస్తున్నారు. రోజంతా సందడి సందడిగా గడిపేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు, ఒక్కటేమిటి ఆటా పాటలతో పండుగను తలపించేలా ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఫొటోలు తీసి వెంటనే కుటుంబ ఆల్బమ్‌లు తయారు చేసి మెమెంటోలుగా అందజేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ అందజేయడంతో మా కుటుంబం అన్న భావన పెరిగేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు.



సమ్మేళనంలో ఆడుతున్న మ్యూజికల్ చైర్

ఆత్మీయులను కలుసుకోవడం సంతోషకరం



ఇంటి పేరు చూసి వారు మావాళ్లే అనుకోవాల్సిన కాలం వచ్చింది. అందరూ వ్యాపారాల పేరుతో వేరే ప్రాంతాలకు వెళ్లిపోవడం, పండగలు కూడా ఎవరికి వారు చేసుకోవడంతో కుటుంబ వ్యవస్థలో దూరం పెరిగిపోయింది. పెళ్లయిన వెంటనే వేరు కాపురాలు పెట్టుకోవడం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పూర్తిగా తగ్గిపోయింది. మనవాళ్లు అన్నవారంతా ఒక్క చోటుకు వచ్చి చేరడం నిజంగా సంతోషకరం. ఇలాంటి రోజు వస్తుందని భావించలేదు. మా వంశ వృక్షం ఎంత ఎత్తుకు ఎదిగిందో చూసి సంతోషపడ్డాను.

— బూర్ల శంకరయ్య, మెదక్

ఫిట్‌నెస్ వైపు యువత చూపు



ఫిట్ నెస్ సెంటర్లో వ్యాయం చేస్తున్న తెల్లాపూర్ యువకులు

శరీరదారుఢ్యంపై ఆసక్తి ▸ తెల్లవారుజాము నుంచే కసరత్తు

రామచంద్రాపురం, జనవరి 4: గ్రామాల్లో ప్రజలు తెల్లవారాగనే నిద్రమేల్కొని వ్యవసాయ పనుల్లో నిమగ్నమవ్వడం, చెరువు గట్లు, బావుల వద్దకు వెళ్లి ఈత కొట్టడం, సాయంత్రం ఆట పోటీలు, కుస్తీలు పడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడం చూస్తుంటాం. కానీ పట్టణ ప్రజలకు ఈ అవకాశం లభించదు. ఆరోగ్యంపై ఆసక్తి ఉన్న వారు ఫిట్‌నెస్ సెంటర్ల వైపు పరుగులు తీస్తున్నారు. తెల్లవారుజాము నుంచే కసరత్తు ప్రారంభిస్తున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని గ్రామాల్లోని యువత ఇదే బాటలో పయనిస్తున్నారు. నగర వాతావరణాన్ని సంతరించుకునే ఈ గ్రామాల్లో ఆరోగ్యం కోసం ఫిట్ నెస్ సెంటర్లకు పరుగులు తీస్తున్నారు. రామచంద్రాపురం మండలంలోని తెల్లాపూర్ గ్రామంలో సుమారు 80 శాతం వ్యవసాయ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో బిల్డర్ల చేతుల్లోకి చేరాయి. గ్రామంలోని చెరువులు కబ్జాలకు గురికావడం, మురుగు నీటితో కాలుష్యం కావడంతో చెరువుల్లో ఈత కొట్టే పరిస్థితి లేదు. ఫలితంగా యువత తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. 80 నుంచి 90 సంవత్సరాల వయస్సు ఉన్న తమ పెద్దలకు ఎలాంటి వ్యాధులు లేవు. 40 సంవత్సరాలు పై బడిన వారికి మాత్రం కాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, దీర్ఘకాలిక వ్యాధులు వస్తున్నాయి. శారీరక శ్రమ లేకపోవడంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని గుర్తించిన యువత ఆరోగ్యం కోసం ఫిట్‌నెస్ కేంద్రాలవైపు చూస్తున్నారు. నగర శివారు పట్టణాలైన నల్లగండ్ల, చందానగర్, లింగంపల్లి తదితర ప్రాంతాల్లోని ఫిట్‌నెస్ సెంటర్లలో యువకులు ఉదయాన్ని శారీరక కసరత్తులు చేస్తూ కనబతున్నారు. ఒకరిని చూసి ఒకరు యువకులు ఫిట్‌నెస్ సెంటర్ల దారి పడుతున్నారు.



పిల్లలతో కలిసి వ్యాయం చేస్తా

పిల్లలిద్దరితో కలిసి వ్యాయామం చేయడం ఆనందాన్నిస్తుంది. ఒక బాబు ఉదయమే ఫిట్‌నెస్ సెంటర్‌కు రాగా, మరో బాబు సాయంత్రం వస్తాడు. నేటి తరం పిల్లలు వ్యవసాయ పనులు చేయరు. ఈ సెంటర్లపైనే ఆసక్తి కనబరుస్తారు. ఇక్కడైనా శారీరక శ్రమ చేస్తే మంచిది. ఆరోగ్యానికి వ్యాయమే ముఖ్యం.

— ప్రభాకర్ రెడ్డి, రైతు

ఉద్యోగ వ్యవహారాల్లో చురుకుదనాన్ని గమనిస్తారు

యువత ఉద్యోగం చేయక తప్పదు. ఇంటర్వ్యూలకు వెళితే ఆయా సంస్థల యజమానులు శరీరధారుఢ్యాన్ని, చురుకుదన్నాన్ని గమనిస్తారు. చురుకుదనం ఉన్న వ్యక్తులకు ప్రాధాన్యమిస్తారు.

— ఉప్పరి ప్రభు, సాఫ్ట్ వేర్ ఉద్యోగి





చురుకుదనం పెరిగింది

ఫిట్‌నెస్ సెంటర్‌కు వెళ్లక ముందు అధిక బరువు, అలసటతో నీరసంగా ఉండేవాడిది. క్రమం తప్పకుండా వెళ్లడంతో చురుకుదనం పెరిగింది. రోజంతా అలసట అనిపించదు.

— జి.సాగర్, టీఆర్ఎస్ నాయకుడు

ఉల్లాసంగా ఉన్నాను

కాళ్ల, నడుం నొప్పులతో బాధపడేవాడిని. కేవలం 'పుట్టల వలె పొట్ట పెరిగితే... పాముల వలె రోగాలు బయటకు వస్తాయి. శ్రమ లేకపోవడంతోనే వస్తున్నాయని గుర్తించాను. క్రమం తప్పకుండా వ్యాయం చేయడం ప్రారంభించాను.

— దేవేందర్‌యాదవ్, తెల్లాపూర్ ఉపసర్పంచ్





నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన కార్ల విక్రయాల ప్రత్యేక మేళా (ఫైల్)

పల్లెల్లోనూ వాహనాల హవా

▸ మారుమూల ప్రాంతంలోనూ కార్లు, బైక్‌ల విక్రయాల్లో జోరు

నారాయణఖేడ్, జనవరి 4 : కొన్నేళ్ల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికైనా కారు ఉందంటే చాలో గొప్పగా చూసే వారు. ద్విచక్ర వాహనాలే ఎక్కువగా కనిపించేవి కావు అలాంటిది ప్రస్తుతం మారుమూల గ్రామాల్లోనూ కార్లు, బైక్‌ల ఎక్కువగానే దర్శనమిస్తున్నాయి. దీంతో షోరూం వ్యాపారస్థులు పల్లెల్లోనూ ప్రత్యేక మేళాలను నిర్వహిస్తున్నారు.

కార్లు, బైక్‌ల మేళాలు పట్టణ ప్రాంతాల్లో నిర్వహించిన సమయంలోనే వేళ్లపైన లెక్క పెట్టే విధంగా విక్రయాలు కొనసాగుతుండడేవి. గతంలో బైక్ కావాలన్నా హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు రైతులు, ఉద్యోగులు సైతం బైక్‌లు, కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. వారి ఆసక్తికనుగుణంగా మేళాలను ఏర్పాటు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే మారుమూల ప్రాంతంలో ఉన్న నారాయణఖేడ్‌లో ప్రస్తుతం ప్రతి నెలా పది కార్లు విక్రయిస్తున్నట్లు షోరూంల ప్రతినిధులు తెలుపుతున్నారు. దీంతో ప్రజలకు చేరువగా వారు మేళాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఫైనాన్స్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నారు. కారును కొనుగోలు చేయడానికి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లకుండా తమ ముంగిట్లోనే అందుబాటులోకి రావడంతో స్థానికంగా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. నారాయణఖేడ్‌లో వరుణ్ మోటర్స్ వారు గ్రామీణ మహోత్సవ్ పేరిట ఏకంగా ప్రత్యేక మేళాను ఏర్పాటు చేయడమే కాకుండా ఉచిత టెస్టు డ్రైవ్ సదుపాయాన్ని కూడా కల్పించారు. దీంతో ఒకే రోజున నాలుగు కార్లు సైతం బుక్ అయ్యాయి. బైక్‌ల మేళాలు కళకళలాడుతున్నాయి. గతంలో సైకిల్‌లను కొనుగోలు చేయడానికి కూడా సాధారణ ప్రజలు జంకే వారు, ప్రస్తుతం తమ అవసరాలకు బైక్‌లు తప్పనిసరి కావడంతో కొనుగోళ్లు పెరిగాయి. ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటిస్తుండడంతో కార్లు, బైక్‌ల అమ్మకాలు జోరందుకున్నాయి.

నెలకు పది కార్లు విక్రయిస్తున్నాం



నారాయణఖేడ్‌లో ప్రస్తుతం నెలకు పది కార్లను విక్రయిస్తున్నాం. గ్రామీణ ప్రాంత ప్రజల అభిరుచికి అనుగుణంగా గ్రామీణ మహోత్సవ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. దీనికి మంచి స్పందన వస్తుంది. కార్లు కొనుగోలు చేసేందుకు హైదరాబాద్ వెళ్లకుండా నారాయణఖేడ్‌లోనే అన్ని సౌకర్యాలు కల్పించడంతో విక్రయాలు బాగా సాగుతున్నాయి.

— ఉదయ్‌రెడ్డి, మేనేజర్





నిజాం కాలంనాటి, అంతకు పూర్వపు నాణేలు

ఎనకటి ఇలువనే వేరు

▸ కాలంతో పోటీలో పడిపోయిన రూపాయి
▸ అప్పటి విలువ తెలిస్తే ఆశ్చర్యమే

కల్హేర్, జనవరి 4 : వెనుకటి నుంచి నేటి వరకు రూపాయి కొనసాగుతూనే ఉంది. కానీ అప్పటి రూపాయికి విలువకు, ఇప్పటి విలువకు మధ్య తేడా తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. పూర్వం ఒక రూపాయిని 768 గవ్వలుగా విభజన చేసేవారు. అందులోని ఒక్క గవ్వకు సరుకులన్నీ వచ్చేవి. నేటికి, వెనుకటికి రూపాయి విభజన, విలువ ఎంత మారిపోయిందో గమనిస్తే నోరు తెరవాల్సిందే. వందల సంవత్సరాల క్రితం నుంచి రూపాయి విభజన ఒక రకంగా ఉంటే నేటి రోజుల్లో రూపాయి విభజన పూర్తిగా నిలిచిపోయింది. చెలామణిలో ఉన్న అర్ధరూపాయిని వ్యాపారస్థులు తిరస్కరించడంతో అనాధికారికంగా అవి చెల్లకుండా పోయి కేవలం నేడు ఒక్క రూపాయి మాత్రమే ప్రారంభ నాణెంగా మారిపోవడం గమనార్హం.

వెనుకటి రూపాయి విభజన ఇలా

వందల సంవత్సరాల నాటి రూపాయి విభజనలోని పేర్లు నేడు మనం వాడుక భాషలో వాడుతుంటాం. 'దమ్మిడికి సరిపోవు, ఒక చిల్లి గవ్వకూడా లేదు' ఇలాంటివి మనం యాదృచ్ఛికంగానే వల్లెవేస్తాం. కానీ వెనుకటి రూపాయి విభజనలో పైసల పేర్లే దమ్మిడీలు, గవ్వలు, చల్లి పైస అని. ఒక్క రూపాయికి రెండు అర్ధరూపాయిలు, ఒక రూపాయికి నాలుగు పావలాలు, ఒక రూపాయికి ఎనిమిది బేడాలు, 16 అణాలు, 32 అర్ధాణాలు, 64 కానీలు, 128 ఏగానీలు, 192 దమ్మిడీలు, 364 ఠక్షలీలు, 768 గవ్వలు ఇలా పూర్వపు రూపాయి వాడుకలో ఉండేది. వందలాది సంవత్సరాల నుంచి ఉన్న ఈ రూపాయి విభజన రాను రాను కాలానికనుగుణంగా తతగ్గిపోయింది. అణాలు, అర్ధాణాలు, దమ్మిడీలకు విలువ లేక పోయింది. నేడు జీవిస్తున్న అప్పటి వ్యక్తులు చెప్పిన దాని ప్రకారం నిజాం నవాబు పాలన వరకు ఇందులో అణాల వరకు ఉండేవు. అంతక ముందు తూటూ పైస నుంచి దమ్మీడీల వరకు కొనసాగుతుండేవి. నిజాం కాలం వరకు అన్ని రకాల నాణేలు రాగితో ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం ఒక పైసా ప్రారంభం కావడంతో పైసా, రెండు, మూడు, అయిదు, పది, ఇరవై పైసలు సిల్వర్‌తో చెలామణి జరిగేవి. అయితే వెనుకటి రూపాయి విభజనలోని పదాలు ప్రస్తుతం జీవిస్తున్న అప్పటి వ్యక్తుల్లో కొద్ది మందికే తెలియటం గమనార్హం.

ఏకాణాకే సరుకులన్నీ

స్వాతంత్ర్యానికి పూర్వం రూపాయికి 16 అణాలు కాగా ఇందులోని ఒక అణా తీసుకెళ్లినా కిరాణ సరుకులు వచ్చేవట. ఒక రూపాయి తీసుకెళ్తే బట్టలు, కిరాణ వస్తువులు అన్ని కొనుకునే వారట. వారాంతపు సంతలకు వెళితే అర్ధరూపాయి. లేక పావలా తీసుకెళ్తే కూరగాయలు, ఇతర వస్తువులు వచ్చేవట. రానురాను కాలం మారడంతో రూపాయి దానితో పోటి పడలేక వెనుక పడడంతో అప్పటి రూపాయి విభజన నేడు చెల్లడం లేదు.

చెల్లని కాసులే

పదేళ్ల క్రితం వరకూ అర్ధ రూపాయి చెలామణిలో ఉండేది. అంతకుముందు పావలా (చారాణ) చెలామణిలో ఉండేది. నేడు రూపాయి మాత్రమే చెలామణిలో ఉంది. గతంలో ఒక రూపాయిని 768 భాగాలుగా (గవ్వలు) విభజించారంటే అప్పటి రూపాయి విలువ ఎంత ఉందో అర్థమౌతుంది. ఒక గవ్వకు వంద సంవత్సరాల క్రితం సరుకులు తగినన్ని వచ్చి ఉండేవంటే రూపాయికి ఉన్న విలువ ఏ పాటిదో తెలుస్తుంది. ఇలా రూపు కోల్పోయిన రూపాయికి పూర్వం ఇంత విలువ ఉందా అని ఆశ్చర్యపోడమే కానీ తిరిగి అవి వచ్చే అవకాశమే లేదు. అప్పటి రూపాయి విభజనలోని పైసల పేర్లు నేడు వెటకారానికి పిలవడానికి మాత్రమే పనికి వస్తుండటం గమనార్హం. ఎవరైనా కలిసి మాట్లాడుకునేటప్పుడు తన వద్ద చిల్లి గవ్వలేదని, తూటు పైసా కూడా లేదని అంటారు. గతంలోని రూపాయి విభజనలోని పైసలు నేడు ఎలాంటి విలువ లేక పోవడంతో నవ్వులాటకు అప్పటి పదాలు వాడుకోవటం గమనార్హం.


పురాతన నాణేలు కావాలా..
పెద్దగుట్టకు వెళ్లాల్సిందే

పురాతన కాలం నాటి నాణేలు చూడాలన్న, సేకరించాలన్నా ప్రస్తుతం కామారెడ్డి, ఇది వరకటి నిజామాబాద్ జిల్లాలోని వర్ని మండలంలోని ప్రఖ్యాత బడాపహాడ్ (పెద్దగుట్ట) దర్గాకు వెళ్లాల్సిందే. అక్కడ పురాతన నాణేలు నేటికి చెలామణిలో ఉన్నాయి. అంటే అక్కడ బిచ్చగాళ్లకు దానం చేయడానికి రూపాయిలకు మార్చి పురాతన నాణేలు ఇస్తుంటారు. బిచ్చగాళ్లు తిరిగి వారికే విక్రయిస్తుంటారు. ఇలా పురాతన కాలం నుంచి ఈ గుట్టపైనే ఉన్న సయ్యద్ షాదుల్లా హుస్సేని దర్గా వద్ద పురాతన నాణేలు చెలామణిలో ఉన్నాయి.

రూపాయి విభజన ఇలా

ఒక రూపాయికి = 2 అర్ధ రూపాయిలు
ఒక రూపాయికి = 4 పావలాలు
ఒక రూపాయికి = 8 బేడలు
ఒక రూపాయికి = 16 అణాలు
ఒక రూపాయికి = 32 అర్ధణాలు
ఒక రూపాయికి = 64 కానీలు
ఒక రూపాయికి = 128 ఏగానీలు
ఒక రూపాయికి = 192 దమ్మీడీలు
ఒక రూపాయికి = 384 ఠోలీలు
ఒక రూపాయికి = 768 గవ్వలు

ఒక్క రూపాయి ఉంటే పదివేలున్నంత



అప్పుడు ఒక్క రూపాయి దగ్గర ఉంటే పది వేయిలు ఉన్నంత ఉంటుండే. నేడు రూపాయికి విలువ లేకుండా పోయింది. మేము ఏకాణాకే కిలో మంచి నూనే కొనుగోలు చేసే వారం. మాకు పూర్వం కూడా రూపాయి విలువ మరింత ఉండేది.

— అల్లాపురం రామయ్య, వృద్ధుడు కల్హేర్


రెండు పైసలతోనే సంతకు వెళ్లే వాళ్లం



ఇంట్లో పెద్దలు రెండు పైసలు ఇస్తే సంతకు వెళ్లి సరుకులు తీసుకొస్తుంటిమి. మేము చినప్పుడు అయితే ఒక అణాకే సరుకులు వచ్చేవి. అప్పటి, ఇప్పటి పరిస్థితి చూసిన మా వయసు వారికి రూపాయి విలువ చూస్తే ఆశ్చర్యం మేస్తుంది. మాకు పూర్వమే రూపాయిని 768 గవ్వలుగా విభజించి చెలామణి చేశారంటే ఇంకా ఆశ్చర్యమే.

— ఎండీ మైనోద్దీన్, వృద్ధుడు, కల్హేర్

ఇప్పటికి అప్పటికి ఎంతో తేడా



నేటి రూపాయికి అప్పటి రూపాయి విభజనకు ఎంతో తేడా ఉంది. పూర్వం రూపాయి విభజన 16 రకాలుగా ఉంది. అదే నేడు కేవలం ఒక రూపాయితో మొదలు. నేను కూలి పనులకు వెళితే రెండు అణాలు ఇచ్చేవారు. ఈ పైసలతోనే వారం రోజులు తిండి దొరికేది. ఇప్పుడా పరిస్థితి లేదు.

— మనూర్ తులశమ్మ, వృద్ధురాలు, కల్హేర్

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
a) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these



24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
    1) విశ్లేషణ 2) సంశ్లేషణ
    3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
    1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
    1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
    3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
    1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
    2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
    3) సాపేక్ష సిద్ధాంతం
    4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
    1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
    2) తక్షణ పునశ్చరణ సూత్రం
    3) స్వీయగమన సూత్రం
    4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
    1) లక్ష్యాత్మక పరిశీలన
    2) తరగతి కాలం
    3) పాఠ్యాంశ నిడివి
    4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
    1) సింహావలోకనం 2) ప్రదర్శన
    3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
    1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
    2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
    3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
    4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
    1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
    3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
    1) పోస్టర్ 2) డయేరియా
    3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
    1) చార్ట్ 2) చిత్రం
    3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
    1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
    3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
    1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
    3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
    1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
    3) అయస్కాంత ధృవాల నియమం
    4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
    1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
    3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
    1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
    1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
    3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
    1) యుణికా 2) శాస్త్ర కేరళం
    3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
    1) రూపన 2) సంకలన
    3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
    1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
    2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
    4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
    1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
    3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
    1) బయోగ్యాస్---------శక్తి వనరు
    2) ------------తరగని శక్తి వనరు
    3) -----------గ్యాస్------శక్తి------
    4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
    1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
    2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
    3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
    4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
    1) గ్రీసు 2) ఈజిప్టు
    3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
    1) నైతిక 2) బౌద్ధిక
    3) సాంస్కృతిక
    4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
    1) సాకెట్ 2) జాక్సన్
    3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
    1) సాధారణీకరించును
    2) సరైన ప్రయోగ విధానం సూచించును
    3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
    1) అధ్యయన 2) అన్వేషణ
    3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
    1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
    1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
    3) బహుమానం
    4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
    1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
    3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్

వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31

వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)

వయోపరిమితి: 28 సంవత్సరాలు

ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20

హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23

రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4

వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 19

చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. బఠాణీ
2. PEAS
3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶.............
2. mptele ▶.............
3. lyeolw ▶.............
4. inbraow ▶.............
5. lihodya ▶.............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనచురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్




చుక్కలు కలపండి



బొమ్మ గీయండి





నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4


జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి
70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM

BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ - ఆదిలాబాద్
రంగ 70 - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ - గద్వాల్
భువనేశ్వరి - ఐజ
శ్రీదేవి 70 - కొత్తకోట
వెంకటేశ్వర - తొర్రూర్
అశోక 70 - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్
శ్రీనివాస - కడ్తాల్
సందీప్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
రాఘవేంద్ర - మక్తల్
బాలాజి - సిద్దిపేట
వెంకటేశ్వర - తూప్రాన్
సాయిబాబా - షాద్‌నగర్
కృష్ణ కళామందిర్ - చర్ల
బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN - 4.20PM
ASIAN - 1.30PM
Cine Planet - 1.30PM
Cinetown - 9.15PM
ASIAN - 4.35,10.30
ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR 10.45,1.50,7.35,10.40
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR 10.35,4.25,7.45,10.50
PVR 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30
అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis 10.15,1.15,7.10,10.10
Cinépolis 10.15,1.15,7.15,10.15
Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30
దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 1.50,7.30,10.20
ASIAN చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | దేవి ఎ/సి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్ | నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహరంగా - పసర

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి

పాశమైలారం అరబిందో పరిశ్రమలో డ్రైవర్ అనుమానాస్పద మృతి

పటాన్ చెరు రూరల్: పాశమైలారం అరబిందో పరిశ్రమ యూనిట్ 5లో ట్రాక్టర్ డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. నారాయణఖేడ్‌కు చెందిన మోహన్‌రెడ్డి(35) ముత్తంగి గ్రామంలో నివాసముంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో పాశమైలారం అరబిందో యూనిట్ 5లో పరిశ్రమల లోపలనుంచి స్క్రాపు తదితర వాటిని ట్రాక్టర్‌లో తరలిస్తున్నాడు. అయితే, పరిశ్రమలోనే అనారోగ్యానికి గురైన మోహన్‌రెడ్డిని సిటీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించామని, ఆసుపత్రిలోనే మరణించాడని అరవిందో యజమాన్యం తెలిపింది. కానీ, పరిశ్రమలోనే మృతిచెందిన మోహన్‌రెడ్డిని చికిత్స పేరుతో ఆసుపత్రికి తరలించి యజమాన్యం తప్పుదోవపట్టిస్తోందని, పరిశ్రమలో కెమికల్ ప్రభావంతోనే మోహన్‌రెడ్డి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తప్పు లేకుంటే పరిశ్రమ యజమాన్యం కుటుంబ సభ్యులకు రూ.30వేలు ఇవ్వడానికి ఎందుకు బేరసారాలాడుతున్నారని లక్దారం ఉపసర్పంచ్ మల్లేష్ ప్రశ్నించారు. యాజమాన్యం రూ.50లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

అర్ధాకలితో భావి భారతం

- పొట్ట నింపని మధ్యాహ్న భోజనం
- ఆకలి పెరిగినా..పెంచని పౌష్టికాహార పరిమాణం

మెదక్ అర్బన్, జనవరి 4: పెట్టే పట్టెడన్నంతో పొట్ట నిండదు. పౌష్టికాహారం సంపూర్ణంగా అందదు. బడికి వచ్చే విద్యార్థులకు అన్నం తిన్నామనే సంతృప్తి మిగలదు. ఇదీ పాఠశాలల్లో భోజన పథకం తీరు. కౌమార దశలోనే విద్యార్థుల ఆకలి పెరిగినా పౌష్టికాహారం పెరగడం లేదు. పరిమిత ఆహారం విద్యార్థుల ఎదుగుదలకు శాపంగా మారుతుంది. ఇలా అర్ధాకలితో పాఠశాలల్లో భావి భారతం కడుపు మాడ్చుకుంటోంది.

ఆకలి బాధను తీరుస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు రప్పించే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంతో విద్యార్థుల సగం పొట్టనే నిండుతోంది. సన్నబియ్యం అందిస్తున్నారన్న మాటే కానీ విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద అందించే ఆహారం విద్యార్థులకు ఏమాత్రం సరిపోవడం లేదు. విద్యార్థులకు ఒకేసారి అన్నం పెట్టి మరోసారి వడ్డించపోవడంతో పెట్టిన కొద్దిపాటి అన్నాన్నే తిని గమ్మున ఉంటున్నారు. మరింత అన్నాన్ని తమ పొట్ట కోరుతున్నా విద్యార్థులు బయటకు చెప్పుకోలేక కడుపు మాడ్చుకుంటున్నారు.



అమలు కానీ భోజన మెనూ

ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ అమలు చేస్తూ విద్యార్థులకు రోజుకో తీరు కాయగూర వండించాల్సి ఉంటుంది. మెదక్ జిల్లాలో 897 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయి. ఇందులో 84,795 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మన పాఠశాలల్లో అమలు చేస్తున్న మెనూ చెప్పుకునే స్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు ఉన్నాయి.

అరకొరగా పౌష్టికాహారం

మధ్యాహ్న భోజనం మెనూలో భాగంగా ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల అన్నం అందిస్తున్నారు. వీరికి తగ్గట్టుగా కూరగాయల వంటకాలు పెడుతున్నారు. ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల చొప్పున వండుతున్న అన్నం వారి పొట్ట నింపడం లేదు . విద్యార్థులకు అందించే అన్నాన్ని 200 గ్రాములకు పెంచి, అందుకు అనుగుణంగా కూరగాయల వంటకాలు పెంచితే విద్యార్థులకు సరిపడా పౌష్టికాహారం అందే అవకాశం ఉంటుందని వారి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

గుడ్డుకూ.. గడ్డుకాలం

పోషకాలు మెండుగా ఉండే గుడ్డు ధరలు అమాంతంగా పెరగడంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గుడ్డు అందించడం కష్టంగా ఉంది. దీంతో పోషకాలు విద్యార్థుల దరికి చేరడం లేదు. బహిరంగ మార్కెట్‌లో గుడ్డు ధర రూ. 5లకు పైగా పలుకుతుండడంతో తమకు భారంగా మారుతోందని నిర్వాహకులు వాపోతున్నారు. పెరిగిన గుడ్ల ధరలకు అనుగుణంగా రేటు చెల్లించకపోవడంత విద్యార్థులకు గుడ్లు అందించడం ఏజెన్సీలు అవస్థలు పడుతున్నారు.

150 గ్రాములు అవసరం

విద్యార్థి దశ ఎదిగే దశ కావడంతో పాటు కౌమారంలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు ఆకలి స్థాయి పెరుగుతుందని పలువురు డైటీషన్లు పేర్కొంటున్నారు. ఈ లెక్కన మధ్యాహ్న భోజనంలో అందించే 150 గ్రాముల అన్నం, వంటకాలు వారి ఆకలి స్థాయికి తక్కువగా ఉన్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. ఒక్కో విద్యార్థికి 350 క్యాలరీలతో పాటు 10 నుంచి 14 గ్రాముల వరకు ప్రొటిన్లు అందించాలని డైటీషన్ల మాట. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ స్థాయిలో పౌష్టికాహారం ఎక్కడా అమలు కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల కౌమారత్వం, ఆకలి స్థాయిని గుర్తించి పౌష్టికాహార పరిమాణాన్ని పెంచాలని డైటీషన్లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థినులు (ఫైల్)

జింక్ లోపం నివారణతోనే అధిక దిగుబడులు



మార్కెట్‌లో అందుబాటులో ఉన్న జింక్ సల్ఫేట్

గజ్వేల్, జనవరి 4: రైతులు సేంద్రియ ఎరువులకు బదులు రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడుతున్నందున భూములు నిస్సారంగా మారుతున్నాయి. ముఖ్యంగా జింక్, బోరాన్, మెగ్నీషియం లాంటి సూక్ష్మపోషకాల లోపం ఏర్పడుతుంది. అందులోనూ వరిలో జింక్ లోపం వల్ల దిగుబడులు అమాంతం తగ్గిపోతున్నాయి. అందువల్ల జింక్ లోటును పూడ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు.

సలహాలు, సూచనలు

– మురుగునీరు బయటకు వెళ్లే పరిస్థితి లేనప్పుడు వాతావరణంలో వాతావరణంలో ఉష్ణోగ్రతలు పడిపోయినప్పుడు జింక్ లోపం బయటపడుతుంది. నేలలో జింక్ లోపం ఉంటే వేసిన ఎరువులు పనిచేయక వృథా అవడంతో పాటు పంట పెరుగుదల సరిగా ఉండదు. దిగుబడులు తగ్గిపోయి వరి పిలకలు తక్కువగా, ఆలస్యంగా వస్తాయి. లేత ఆకుల ఈనెల మధ్య భాగం పసుపురంగులోకి మారిపోతుంది. వరి కుశించి గడుసుబారిపోతుంది. జింక్ లోపం నివారణకు వర్మికంపోస్ట్, పశువుల పేడ, ఇతరత్రా సేంద్రీయ ఎరువులను పంటలకు అందించాలి. వీలు కానప్పుడు, వరినాటే ముందు ఎకరాకు 20కిలోల చొప్పున జింక్‌సల్ఫేట్‌ను చల్లుకోవాలి. భాస్వరం ఎరువులతో వీటిని కలుప వద్దు. జింక్ సల్ఫేట్ వేయడానికి ముందు, తరువాత కనీసం నాలుగు రోజుల వ్యత్యాసం ఉండేలా చూసుకోవాలి. వరి నాటకముందు వేయలేకపోతే వరి పంటపై పిచికారీ చేయవచ్చు. నాటు పూర్తయిన 20 రోజులకు ఓసారి, వారం రోజులలో ఒకసారి ఎకరాకు 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. 15 రోజుల వ్యవధిలో మరో దఫా పిచికారీ చేస్తే జింక్ లోపం తలెత్తకుండా చూసుకోవచ్చు. సేంద్రియ ఎరువులను వాడకుంటేనే జింక్ లోపం ప్రధానంగా బయటకు వస్తుంది. అందువల్ల ప్రతి రైతు వరి సాగుకు ముందు పచ్చిరొట్ట విత్తనాలను నేలలో సాగు చేసి కలియదున్నాలి.





సైకిల్ సవారీ

సైకిలే కదా అని చులకనగా చూడకండి... తొక్కే కొద్దీ ఒంట్లోని కొవ్వును కరిగిస్తుంది. చెమటలు పట్టించి మనలోని సత్తువను నిద్ర లేపుతుంది. కొత్త ఉత్తేజాన్ని నింపుతుంది. అందుకే... అది మనకు ఆరోగ్యమిత్ర. ఇంతటి ప్రయోజనం గల ఈ వాహనంపై ఇప్పుడిప్పుడే దృష్టి సారిస్తున్నారు. సైక్లింగ్‌ను ఓ ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పుడు మెట్రో కూడా నగరవాసులను సైకిలింగ్ చేయాలనే ప్రోత్సహిస్తోంది.



ఐటీ సంస్థలు...యువత ఆసక్తి ▸▸ మెట్రో సైకిల్స్‌తో మరింత ఆదరణ ▸▸ నగరంలో నయా సంస్కృతి

- నగరంలోని ఇన్ఫోసిస్ తదితర సాఫ్ట్‌వేర్ సంస్థలు తమ కార్యాలయం పరిసరాల్లో సైకిల్‌ను మాత్రమే వినియోగించాలంటూ సిబ్బందికి సూచిస్తున్నాయి. ఇదే బాటలో మరికొన్ని సంస్థలు ఇప్పుడు నడుస్తున్నాయి.
- కొన్ని కళాశాలలు సైతం క్యాంపస్‌లో ఇలాంటి పద్ధతినే అవలంబిస్తున్నాయి. ప్రాంగణంలో సైకిల్ మాత్రమే వినియోగించాలని నిబంధనలను విధిస్తున్నాయి.
- హైదరాబాద్ బైస్కిల్‌క్లబ్‌కు చెందిన దాదాపు 200 మంది సభ్యులు సైకిల్ ప్రాచుర్యాన్ని పెంచేందుకు... తీవ్రంగా కృషి చేస్తున్నారు.
- యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన సెంటర్ ఫర్ ఫిజికల్ ఫిట్‌నెస్ స్పోర్ట్స్ అండ్ సైన్సెస్ సంస్థ సైతం వారాంతాల్లో సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తోంది.
- నగరంలోని కొన్ని పోలీస్‌స్టేషన్‌లలో సైతం వారంలో ఒక రోజు సైకిల్‌పై విధులకు రావాలనే ప్రతిపాదన ఉంది. కానీ... ఇది ఇంకా అమలుకు నోచుకోలేదు.

ఫిట్ గురు..

ఆరోగ్యం... పర్యావరణం

ఓ పక్క ఆరోగ్య పరిరక్షణ, మరో పక్క పర్యావరణ ప్రయోజనకారి సైకిల్. నగరంలోని కొన్ని సాఫ్ట్‌వేర్ పర్యావరణ ప్రయోజనకారిగా కూడా మారింది. నగరంలోని కొన్ని సాఫ్ట్‌వేర్ సంస్థలు దీని ఆవశ్యకతను గుర్తించాయి. తమ సంస్థలో పనిచేసే సిబ్బంది వాహనాలను కార్యాలయం ఆవరణ బయటే పార్కు చేసి.. ప్రత్యేకంగా సమకూర్చిన సైకిళ్లను మాత్రమే లోపలకు అనుమతిస్తున్నాయి. ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఇందుకు ఉదాహరణ. కాలుష్యం ప్రభావం తమ సిబ్బందిపై పడకుండా ఉండేందుకు ఇలా చేస్తున్నట్టు వారు చెబుతున్నారు. దీని వల్ల ఉద్యోగులకు కొద్దిపాటి శారీరక శ్రమ కూడా కలుగుతుందనేది వీరి ఉద్దేశం. ఇప్పుడు ఈ బాటలో చాలా సాఫ్ట్‌వేర్ సంస్థలు పయనిస్తున్నాయి.

జోరందుకున్న పోటీలు

కుర్రకారులో సరికొత్త ఉత్సాహాన్ని నింపేందుకు నగరంలోని కొన్ని సంస్థలు సైతం ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగానే హైదరాబాద్ బైస్కిల్ క్లబ్‌లో దాదాపు 200 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా వివిధ సందర్భాల్లో సైకిల్‌నే వాడతారు. ఎకో ఫ్రెండ్లీగా ఉండాలంటూ ప్రచారం చేస్తూ వారాంతాల్లో సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. తద్వారా దీని ప్రయోజనాన్ని వివరిస్తున్నారు. ఇంకా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన స్పోర్ట్స్ అండ్ సైన్సెస్ సంస్థ సైతం వారాంతాల్లో వర్సిటీ నుంచి గోపన్‌పల్లి వరకు సైక్లింగ్ పోటీలను నిర్వహిస్తోంది. గతంలో ఓ పోలీసు అధికారి తన కింది స్థాయి సిబ్బందికి వారంలో ఒకరోజు సైకిల్‌పై రావాలంటూ సూచించిన విషయం తెలిసిందే.

మెట్రోతో మరింత చేరువ....

నగరంలో మెట్రో రైలు అందుబాటులోకి వచ్చింది. ఇది వస్తూ వస్తూ నగరవాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సైక్లింగ్ వైపు వారి దృష్టి మళ్లేలా చేసింది. మెట్రో దిగగానే స్టేషన్‌లలో సైకిల్ బైక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. స్టేషన్ సమీప ప్రాంతాలకు వెళ్లే వారు వీటిని ఉపయోగించేలా ఏర్పాట్లు చేసింది. ఈ ప్రయత్నం వల్ల నగర వాసులకు సైకిల్ తొక్కడం ఓ అలవాటుగా మార్చడంలో మెట్రో కీలకంగా మారబోతుందనడంతో అతిశయోక్తి లేదు.



వ్యాయామానికి ప్రత్యేకం

ఇప్పుడు ఇంట్లో వ్యాయామం చేసుకునేందుకు సైతం స్టాండింగ్ సైకిళ్లు ఎన్నో ఆధునిక హంగులతో మార్కెట్లో లభిస్తున్నాయి. ఫిట్‌నెస్ కోసం రూ.వేల నుంచి రూ.లక్షల్లో ఖర్చు చేసి మరీ వీటిని ఇంట్లో ఏర్పాటు చేసుకుంటున్నారు. స్పీడుకు తగ్గట్టుగా వీటిని మార్చుకుంటున్నారు. తొక్కేటప్పుడు ఎంత సమయం పడుతుంది... ఎన్ని సార్లు తొక్కుతున్నాం... ఒంట్లో ఎంత కొవ్వు శాతం కరుగుతుంది అనే అంశాలను తెలుకునేలా వీటిని రూపొందించారు. శరీరాన్ని ఉత్తేజ పర్చడమే కాకుండా స్టాండింగ్ సైకిల్ కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. ప్రతి రోజూ ఉదయం గంట పాటు సైక్లింగ్ చేయడం వల్ల తాను రోజంతా ఉత్సాహంగా ఉండగలుగుతున్నానని బంజారాహిల్స్‌కు చెందిన రతన్ అంటున్నారు. గతంలో జిమ్‌లోకి వెళ్లి సైక్లింగ్ చేసేవాడినని, ప్రస్తుతం స్టాండింగ్ సైకిల్‌ను కొనుగోలు చేసి ఇంట్లోనే చేస్తున్నానని వివరించారు. తనతో పాటు ప్రతి రోజూ కుటుంబ సభ్యులంతా అరగంట పాటు స్టాండింగ్ సైక్లింగ్ చేస్తున్నారన్నారు.

ఫిట్‌నెస్ పోటీలు

ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడంతో పాటు సైక్లింగ్‌పై మక్కువ పెరిగేలా ఫిట్‌నెస్ సెంటర్లు తమ కార్యకలాపాలను రూపకల్పన చేసుకుంటున్నాయి. స్టాండింగ్ సైకిల్‌ను తొక్కిస్తూ పోటీలు నిర్వహిస్తున్నాయి. ఆన్‌లైన్ ద్వారా ఇతర నగరాలకు కనెక్ట్ అవుతూ నగర యువత పోటీ పడుతోంది. ఈ వేగం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలు కరిగిపోవడంతో పాటు శరీరాకృతిని బాగు చేస్తుందని ఫిట్‌నెస్ ట్రైనర్ అమర్‌రుపాన్ అంటున్నారు. వీకెండ్ వస్తే తన ఫిట్‌నెస్ సెంటర్‌లో ఇలాంటి పోటీలు పదుల సంఖ్యలో జరుగుతున్నాయన్నారాయన.

రోడ్లపై కాగితం కనిపించదు!

- ▸▸ సింగపూర్ తరహాలో చార్మినార్ పరిసరాలు
- ▸▸ పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రతపై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): చారిత్రక చార్మినార్ పరిసరాలు సింగపూర్ తరహాలో శుభ్రతకు కేరాఫ్‌గా మారనున్నాయి. రహదారులపై కాగితపు ముక్క కనిపించకుండా జీహెచ్ఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. వీధి వ్యాపారులు, దుకాణదారులకు రెండు చెత్త డబ్బాలు, అరగంటకోసారి చెత్త సేకరణ, ప్రతి 20-30 మంది వీధి వ్యాపారులకో పారిశుధ్య కార్మికుడి పర్యవేక్షణ వంటి చర్యలతో ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాన్ని మరింత శుభ్రంగా మార్చే ప్రయత్నం ప్రారంభించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వీధి వ్యాపారులు, దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఒక్కో వీధి వ్యాపారికి రెండు చెత్త డబ్బాలు అందజేశారు. ప్రతి 20- 30 మంది వీధి వ్యాపారులకు ఒక పారిశుధ్య కార్మికుడిని నియమించి వాళ్లు రోడ్లపై చెత్త వేయకుండా చూసే బాధ్యతను అప్పగించారు. చార్మినార్ పరిసరాల్లో ఉన్న డస్ట్‌బిన్‌లను తొలగించారు. దుకాణదారులు, వీధి వ్యాపారులు డబ్బాల్లో వేసే చెత్తను ప్రతి అరగంటకోసారి తొలగించేలా ఏర్పాట్లు చేశారు. రోడ్లపై చిన్న కాగితం, ప్లాస్టిక్ కవర్ ఉండకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ అధికారులను నియమించారు. చార్మినార్‌ను సందర్శించే పర్యాటకుల ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటున్నారు.



వీధి వ్యాపారులకు ఇచ్చిన తడి, పొడి చెత్త డబ్బాలు

నేటి నుంచి డే అండ్ నైట్ ఫుట్‌బాల్ టోర్నీ



క్రీడాపోటీలకు సిద్ధమైన బాగారెడ్డి స్టేడియం

జహీరాబాద్, జనవరి 4: ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు అంత రాష్ట్ర డే అండ్ నైట్ ఫుట్‌బాల్ పోటీలను యంగ్‌స్టార్ స్పోర్టింగ్ క్లబ్ ఆధ్వర్యంలో బాగారెడ్డి స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని వికార్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మహరాష్ట్ర లోని ముంబాయి, జాల్నా, పర్భనీ, నాందేడ్, కర్ణాటకలోని ఉద్గీర్, బీదర్, గుల్‌బర్గా జట్లతో పాటు రాష్ట్రంలో హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాలకు చెందిన 16జట్లు మూడు రోజుల పాటు నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నాయి. ఈ టర్నోమెంట్ కోచ్‌లు ఏజాజ్, ఎండీ బాబన్, ఎండీ అక్బర్‌ల ఆధ్వర్యంలో కొనసాగుతుంది. జహీరాబాద్ పట్టణంలోని మూసానగర్ కాలనీకి చెందిన వికార్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. విన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.25వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.15వేల నగదును ఇవ్వడం జరుగుతుందన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో జాతీయ స్థాయిలో డిప్లొమా పొందిన రాములు



జాతీయ స్థాయిలో డిప్లొమా ధృవ పత్రం అందుకుంటున్న రాములు

నారాయణఖేడ్, జనవరి 4: జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన సిర్గాపూర్‌కు చెందిన రాములు డిప్లొమా సర్టిఫికెట్‌ను సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు మహిపాల్ నుంచి అందుకున్నడు. గత నెల 23, 24 తేదీలలో జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో రాములు పాల్గొని డిప్లొమా ధృవపత్రం అందుకున్నాడు. రాములు గతంలో కూడా అమృత్‌సర్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని కూడా ధృవపత్రాన్ని పొందాడు. ఇటీవల తెలంగాణ స్థాయిలో జరిగిన పోటీల్లో రాములు మొదటి స్థానంలో నిలిచాడు. మారుమూల ప్రాంతానికి చెందిన రాములు జాతీయ స్థాయిలో డిప్లొమా ధృవ పత్రం అందుకోవడంపై పలువురు ఆయనను అభినందిస్తున్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా సమాజంలో చైతన్యం

- మా కోసం కాదు మీకోసమే అంటూ సేవాకార్యక్రమాలు
- విద్యతో పాటు... సామాజిక కార్యక్రమాలు

సిద్దిపేట టౌన్, జనవరి 4: జాతీయ సేవ పథకం(ఎన్‌ఎస్‌ఎస్) ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో చైతన్యాన్ని తీసుకువస్తున్న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. డిగ్రీ కళాశాలలో 6 ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు ఉన్నాయి. వీటిలో 5 పురుషుల, ఒకటి మహిళ యూనిట్లు ఉన్నాయి. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌లో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలకు చెందిన విద్యార్థులు 100 మంది చొప్పున ఒక్కో యూనిట్‌లో ఉంటారు. ప్రతి యూనిట్‌కు కళాశాలకు చెందిన అధ్యాపకుడు ఒక ప్రోగ్రాం ఆఫీసరుగా ఉంటాడు. విద్యార్థులందరినీ కోఆర్డినేట్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళడంలో క్రియా శీలక ప్రాత పోషిస్తాడు. ఇప్పటి వరకు సిద్దిపేట చుట్టూ పక్కల ఉన్న మండలాల్లోని వివిద గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శిభిరాలను నిర్వహించారు.

శీతాకాలంలో శిబిరాలు

ప్రతి సంవత్సరం శీతాకాలంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని నిర్వహిస్తారు. కళాశాలకు చెందిన ఈ 6 యూనిట్లు గ్రామాలను ఎంచుకొని ఒక్కో యూనిట్ ఒక్కో గ్రామానికి వెళ్ళి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇప్పటివరకు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలను సిద్దిపేట, కొండపాక, చిన్నకోడూరు, నంగునూరు, మిరుదొడ్డి, దుబ్బాక మండలాలకు చెందిన గ్రామాలు ఎన్‌సాన్‌పల్లి, ఎల్లుపల్లి, బక్రిచెప్యాల, పొన్నాల, బూర్గుపల్లి, రాఘవాపూర్, రామునిపట్ల, గంగాపూర్, చంద్లాపూర్, రామంచ, కమ్మరపల్లి, మర్పడ్గ తదితర గ్రామాల్లో ఈ శిబారాలను నిర్వహించారు. 7 రోజుల పాటు శిబిరాన్ని నిర్వహిస్తారు. మొదటి



చెత్తా చెదారం, పిచ్చిమొక్కలు తొలగిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు (ఫైల్)

రోజు గ్రామంలో ఉన్న సమస్యలపై సర్వే చేస్తారు. రెండో రోజు గ్రామంలో చేయ్యాల్సిన కార్యక్రమాలతో ప్రణాళికను తయారు చేస్తారు. ప్రతి రోజు ఉదయం శ్రమదానం, మధ్యాహ్నం అవగాహన, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. చివరి రోజు గ్రామంలో గ్రామ సభను నిర్వహించి గ్రామంలో చేసిన కార్యక్రమాలపై ఒక పత్రాన్ని తయారు చేసి గ్రామ పంచాయితీకి అందజేస్తారు. ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలను చైతన్య పర్చడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తారు.

పరిసరాల పరిశుభ్రత

సమాజ సేవలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ముందున్నారు. పరిసరాల పరిశుభ్రత, అక్షరాస్యత అభివృద్ధి, గ్రామాల్లోని సమస్యలపై సర్వే, ఏయిడ్స్, ఇతర వ్యాధులపై అవగాహన, ఓటు హక్కు అవశ్యకత, రక్తదాన శిబిరం, హరిత హారం, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తారు. శ్రమదానం ద్వారా గ్రామాల్లో ఉన్న పరిసరాలను పరిశుభ్రం చేస్తారు. మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటారు. గ్రామాల్లో ప్రజలకు వచ్చే అంటువ్యాధులపై అవగాహక కల్పిస్తారు. అవి రాకుండా తీసుకోవాడానికి జాగ్రత్తలను తెలియజేస్తారు. ఓటు



రక్తదానం చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు (ఫైల్)

హక్కు అవశ్యకత, మూఢనమ్మకాల నిర్మూలనకు తగు సాంస్కృతిక ప్రదర్శనలను ఇస్తారు. ప్రభుత్వ పథకాలపై చైతన్యాన్ని కలుగజేస్తారు. అవినీతి నిర్మూలన, నగదు బదిలీ పథకం, భూగర్భ జలాల పెంపు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యాన్ని తీసుకువస్తారు.

మర్పడ్గలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం

కొండపాక మండలం మర్పడ్గ గ్రామంలో ఎస్సీ కాలనీలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మణాన్ని చేపట్టడంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు క్రియా శీలక ప్రాత పోషించారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో మరుగుదొడ్లు లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు (ఫైల్)

గమనించిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మరుగుదొడ్లు నిర్మించుకోవడం ఆవశ్యకతను వివరించారు. ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవడానికి కావల్సిన గుంతలను ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తీసి వారు వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకునేలా చేశారు.

కళాశాల కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ముందంజ

కళాశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లదే క్రియాశీలక పాత్ర. కళాశాలలో జరిగే ప్రతి సమావేశాన్ని ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు కోఆర్డినేట్ చేస్తారు. కళాశాలలో ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతారు. మొక్కలను పెద్దఎత్తున నాటారు. ప్రతి రోజు మొక్కల సంరక్షణను చర్యలు తీసుకుంటున్నారు. మొక్కలను కావల్సిన నీటిని పోసి వాటిని సంరక్షిస్తారు. కళాశాలలో జరిగే కార్యక్రమాల్లో ముందంజలో ఉండి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అందరినీ అలరిస్తారు. తమ ఆట, పాటల ద్వారా కార్యక్రమాన్ని మరింత ఉత్తేజితం చేస్తారు.

ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌కు రాష్ట్ర స్థాయి ప్రశంస

కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కొక్కండ ప్రభకు 2017 సంవత్సరంలో రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా విద్యార్థులను చైతన్యం చేస్తూ తగు కార్యక్రమాలను రూపొందించడంలో క్రియా శీలక పాత్ర పోషించినందుకు ఈ అవార్డు లభించింది.

ఈసారైనా ఆలురైతు గట్టెక్కేనా?

- తగ్గిన ఆలు విస్తీర్ణం
- అందని ప్రభుత్వ ప్రోత్సాహకం
- గిడ్డంగి లేక నిరుత్సాహం

ఝరాసంగం, జనవరి 4: గత రెండు, మూడేళ్లుగా ఆరుగాలం శ్రమించి ఆలును సాగుచేసిన రైతులు నష్టాలు చవిచూశారు. జహీరాబాద్ ప్రాంతం ఆలు సాగుకు ఎంతో అనువైనది. గతంలో బోరుబావుల కింద ఖరీఫ్‌లో పెసర, సోయాబీన్, మినుము పంటలను సాగుచేసుకుని వాటిని తీసి ఆ స్థానంలో ఎంతోమంది రైతులు బంగాళదుంపను సాగు చేసేవారు. ఈ పంట తక్కువ కాలవ్యవధిలో చేతికి రావడం వల్ల గతంలో రైతులు అధికంగా ఆలుగడ్డను సాగుచేయడానికి ఆసక్తి చూపేవారు. ఆలు విత్తనం కోసం ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా తదితర ప్రాంతాలకు ఇక్కడి నుంచి రైతులు వెళ్లి కొనుగోలు చేసుకుని వచ్చేవారు. ఆలుగడ్డ పంట సాగుకోసం రైతులు పశువుల ఎరువును, కోళ్ల ఎరువును వేలాది రూపాయలు వెచ్చించి దుక్కిలో వేసి ఆలు విత్తనాన్ని విత్తుకునేవారు. సుమారు ఎకరానికి రూ. 20వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడులను వెచ్చించేవారు. పంట దిగుబడి అధికంగా వచ్చినప్పటికీ తీరా మార్కెట్‌లోకి వెళ్లే సరికి ధర లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనయ్యేవారు. ఆలు రైతులకు గత మూడు, నాలుగు ఏళ్ల నుంచి ధర కలిసిరాకపోవడంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ పంటను సాగుచేసిన రైతులు అప్పుల ఊబిలో మునిగిపోయారు. పంటసాగుకోసం చేసిన అప్పులు ఇప్పటికీ కూడా తీర్చలేని పరిస్థితి ఉంది. దీంతో కొంత మంది రైతులు మాత్రమే సాగుచేశారు. ఈ సారైన ఆలుగడ్డ పంట గట్టెక్కిస్తుందనే ఆశతో పంటను సాగుచేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.800ల నుంచి రూ.1100ల ధర పలుకుతుండటంతో రైతుల్లో కొంతమేర ఆశలు రెకెత్తిస్తున్నాయి.

జహీరాబాద్ డివిజన్‌లో సాగుతీరు

జహీరాబాద్ మండలంలో 750ఎకరాలు, ఝరాసంగం మండలంలో 250ఎకరాలు, కోహీర్‌లో 300ఎకరాలు, న్యాల్‌కల్‌లో 320ఎకరాలలో, రాయికోడ్‌లో 120ఎకరాలలో రైతులు ఆలుగడ్డ పంటను సాగుచేశారు. గతేడాది ఈ ప్రాంతాలలో సుమారు 2300మంది రైతులు ఈ పంటను సాగుచేశారని సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రభుత్వ ప్రోత్సాహకం కరువు...

ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆలుసాగు చేసుకున్న రైతులు నష్టపోతే ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు ఎకరానికి రూ.5వేలను పరిహారంగా ఇస్తామంది.. దీనికోసం సంబంధిత అధికారులు రైతుల నుంచి బ్యాంకు ఖాతాపుస్తకాలు, ఆధార్



ఝరాసంగం మండలంలో సాగు చేసిన ఆలు పంట

కార్డులు, పంటలఫోటోలను సేకరించారు. కాని ఇప్పటికీ రైతుల ఖాతాలలో జమ కాలేదు.

గిడ్డంగి సదుపాయం లేక నిరుత్సాహం

జహీరాబాద్ ప్రాంతంలో రైతులు ఆలుగడ్డ పంటను అధికంగా సాగుచేస్తారు. ఈ పంట 70నుంచి 80రోజుల్లో పొలంలో నుంచి తీస్తారు. తీసిన సమయంలో ఆలుగడ్డ పంటకు మార్కెట్‌లో ధర లభించదు. ఈ పంటను నిల్వ చేసుకుందామంటే ఈ ప్రాంతంలో గిడ్డంగి సదుపాయం లేదు. దీంతో పంటను తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ప్రజాప్రతినిధుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో గిడ్డంగులను ఏర్పాటు చేసినట్లైతే రైతులు ఆలుసాగు వైపు ఆసక్తి చూపే అవకాశం ఉంది.

ప్రభుత్వ ప్రోత్సాకం కరువైంది



గతేడాది ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆలు పంట తీవ్రంగా నష్టపోయింది. పంట సాగు కోసం చేసిన అప్పులు ఇప్పటి వరకు తీర్చలేని పరిస్థితి. ప్రభుత్వం ఆలు రైతులకు ఎకరానికి రూ.5 వేల ప్రోత్సాహం అందజేస్తామని చెప్పినప్పటికి ఇప్పటి వరకు అందజేయలేదు.

—బశెట్టి, బోరెగావ్

కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలి



జహీరాబాద్‌లోని రైతులు ఆలుగడ్డ పంట ను అధికంగా సాగు చేస్తారు. పంట చేతికి వచ్చినప్పుడు నిల్వ చేసుకుందామంటే కోల్డ్ స్టోరేజీ లేకపోవడంతో మార్కెట్‌లో ఏ ధర ఉంటే ఆ ధరకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇకనైనా ఏర్పాటు చేస్తే మేలు

—సంజీవ్, బిడకన్నె



వణుకుతూనే ఉషోదయపు వెచ్చదనం కోసం..

అసలే వణికించే చలి.. దారిని కమ్మేసిన మంచు.. చలికి తట్టుకోలేక జనం సూర్యోదయమైనా బయటకు రావడం లేదు. పిచ్చుకలు చలికి రాత్రంతా వణికి.. పొద్దుపొద్దున ఉషోదయ కిరణాల కోసం ఎదురుచూశాయి. తొలి ఎండ కోసం చిటారుకొమ్మలపై ఆశగా సిద్దిపేట పట్టణ శివారులో కనిపించాయి.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట జిల్లా





గుడుంబారహితం చేసినందుకు ప్రశంస

సిద్దిపేట అర్బన్, జనవరి 4: సిద్దిపేట జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చడంలో ప్రతిభ చూపిన ముగ్గురు ఎక్సైజ్ సిబ్బందికి హైదరాబాద్‌లోని ఎక్సైజ్ డైరెక్టర్ కార్యాలయంలో గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ప్రశంసాపత్రాలు అందజేశారు. చేర్యాల, హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని గ్రామాలు, తండాల్లో గుడుంబా తయారీని నిరోధించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ మాధవరెడ్డి, హుస్నాబాద్ హెడ్‌కానిస్టేబుల్ ముకుందరెడ్డి, చేర్యాల కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌రెడ్డికి ప్రశంసాపత్రాలు అందజేసినట్టు జిల్లా ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ తెలిపారు.

TATA TEA జెమిని

టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీ

ఆంధ్రజ్యోతి ABN

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 80కి పైగా కేంద్రాల్లో పోటీలు

ప్రతి కేంద్రంలో

మొదటి బహుమతి	రూ. 5,000/-
రెండో బహుమతి	రూ. 3,000/-
మూడో బహుమతి	రూ. 2,000/-

బంపర్ బహుమతులు

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫైనల్ విజేతలకు

మొదటి బహుమతి	రూ. 30,000 x 2
రెండో బహుమతి	రూ.10,000 x 2
మూడో బహుమతి	రూ. 5,000 x 4

★ ప్రతి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారి నుంచి రాష్ట్రస్థాయి ఫైనలిస్టుల ఎంపిక

★ కర్ణాటక, తమిళనాడు విజేతలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఫైనల్స్‌లో పాల్గొనాలి.

ముగ్గుల పోటీ నిబంధనలు

- మహిళలు మాత్రమే పాల్గొనాలి
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి
- ముగ్గును వేసేటపుడు ఎలాంటి పరికరాలు వాడొద్దు
- ముగ్గుల్లో గొబ్బెమ్మలు అమర్చవచ్చు. ఇతరత్రా వస్తువులను వాడొద్దు
- ముగ్గు, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 2గంటలు

పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభం

నేడు నర్సాపూర్‌లో

వేదిక: ఐబీ గెస్ట్‌హౌస్ ప్రాంగణం

స్పాన్సర్: మురళీధర్ యాదవ్, చైర్మన్, అజయ్ స్మారక చారిటబుల్ ట్రస్ట్, నర్సాపూర్

పోటీల్లో పాల్గొనేవారు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 9985410927, 9985456984

శనివారం మెదక్‌లో

వేదిక: సిద్ధార్థ్ మోడల్ హైస్కూల్, వెంకట్రావు కాలనీ, మెదక్

స్పాన్సర్: కె.శ్రీనివాస్ చౌదరి, కరస్పాండెంట్, సిద్దార్థ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్

పోటీల్లో పాల్గొనేవారు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 9963666434, 9985456984

ఆదివారం

పటాన్‌చెరులో..

వేదిక: మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణ

స్పాన్సర్: జి.శ్రీశైలంయాదవ్, ఎంపీపీ అధ్యక్షుడు, పటాన్‌చెరు

పోటీల్లో పాల్గొనేవారు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 8121170800

గజ్వేల్‌లో

వేదిక: మల్లారెడ్డి గార్డెన్స్

స్పాన్సర్లు: గాడిపల్లి భాస్కర్ (జీపీఎస్పీ చైర్మన్), సంజయ్‌గుప్తా, రత్నశ్రీ భారత్ గ్యాస్ ఏజెన్సీ.

పోటీల్లో పాల్గొనేవారు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 9985411311, 9292302223



